ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, మార్చి 9, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- III నంబరు --4

శక సంవత్సరము - 1931, ఫాల్గుణం - 18

## TUESDAY, THE 9th MARCH, 2010

**13 L.A. IV SESSION, VOL—III No. - 4**

**18 - Phalgun, 1931 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(4వ సమావేశము : 16 వ రోజు)**

**మంగళవారము, మార్చి 9, 2010**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

6. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

7. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)


--------

**(Mr Speaker in the Chair)**

....

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice by Sri M. Narasimlu garu and others regarding the hardships of various sections of people due to erratic power supply is disallowed.

Adjournment Motion given notice by Sri B. Satyananda Rao garu and others regarding the hardships of ryots and students due to un-official power cuts in the State is disallowed.

Adjournment Motion given notice by Sri G. Mallesh garu and others regarding the shortage of power causing hardships to students and farmers is disallowed.

Adjournment Motion given notice by Sri G. Kishan Reddy garu regarding the alleged indifference of the Government towards the shortage in power supply and un-official power cuts resulting in hardships to students, ryots, workers and general public is disallowed.

Adjournment Motion given notice by Sri Julakanti Ranga Reddy garu regarding the measures to be taken by the Government to overcome the problems of power cut and scarcity of drinking water and drying up of crops is disallowed.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గడ్డి పరకలు, లాంతర్లు పట్టుకుని తమ స్థానాలవద్ద నిలబడి విద్యుత్ కోతలపై నిరసన వ్యక్తం చేస్తూ, " కాంగ్రెస్ పాలన – అంధకార మయం, కరెంటు లేక ఎండిన పైరులు – తగులబెడుతున్న రైతన్నా, కాంగ్రెస్ పాలనలో కష్టాలు ఇనిన్ని కావన్నా! ఎండుతున్న పైరులు – దిగాలుగా రైతన్నలు" అన్ని వ్రాసి వున్న చిన్న ఫ్లెక్సీ బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

Please take your seats. Please resume your seats. See, మనం ఆల్‌రెడీ.. ఒక్క నిమిషం.. Please take your seats.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు (నగరి)ః సార్, ప్రభుత్వం నుంచి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: Please take your seats. Please go through your agenda papers, which are furnished to you. It's not correct, It's not correct. Please resume your seats. It's not correct.

(ఈ సందర్భంలో ప్రజారాజ్యం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ స్థానాల వద్ద నుండి ముందుకు వచ్చి " కరెంటు కోతలు ఆపండి – ప్రజల కష్టాలు తీర్చండి, ముసురుకున్న విద్యుత్ కష్టాలు – చేష్టలుడిగిన

సర్కార్, ఎండుతున్న పైరులు, గగ్గోలు పెడుతున్న రైతులు – పట్టించుకోని పాలకులు " అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

Please don't take bad inspirations. Please don't take bad inspirations, take the good inspirations. Please resume your seats. I request you to resume your seats.

(ఈ దశలో అప్పటికే పేపర్ ప్లకారులు, ఫ్లెక్సీ బ్యానర్లతో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజారాజ్యం, తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, విద్యుత్ కోతలు ఆపాలని నినాదాలు చేస్తూ తమ, తమ స్థానాల వద్ద నుండి గౌరవ సభాపతి గారి పోడియం వద్దకు రాసాగారు)

The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 09.05 AM)

(THE HOUSE RE-ASSEMBLED AT 9-48 AM WITH HON'BLE SPEAKER IN THE CHAIR)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి(కొనసాగింపు)

(వెనువెంటనే పీఆర్‌పీకి చెందిన గౌరవ సభ్యులు "కరెంటు కష్టాలు తీర్చాలి, రైతుల్ని, విద్యార్థుల్ని ఆదుకోవాలి "మరియు " ఎండుతున్న పైర్లు గగ్గోలు పెడుతున్న రైతులు "అనే ప్లకార్డులను గౌరవ సభాపతికి చూపిస్తూ, తమ స్థానాలలో నిలబడి ముందుకు వచ్చుటకు ప్రయత్నించసాగారు)

MR.SPEAKER: Please resume your seats. A Statement will be delivered tomorrow after the Question Hour.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు ః ముందు స్టేట్‌మెంట్ ఇవ్వ మనండి సార్..

MR.SPEAKER: Question No.1637 Minister for Revenue. There are more than 50 persons who have given this Question.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు ః ముందు స్టేట్‌మెంట్ ఇవ్వండి సార్..

మిస్టర్ స్పీకర్ ః రేపు క్వశ్చన్ అవర్ తరువాత పవర్ పైన స్టేట్‌మెంట్ చేయడం జరుగుతుంది.

This Question is given by as many as seven Parties. One person from each Party is allowed to speak.

(At that moment some of the Members belonging to TDP held some placrds high)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### వరదలవల్ల నష్టం

ప్రశ్న నెం.151 (1637)

సర్వశ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి(వనపర్తి), కె.ఇ.ప్రభాకర్రెడ్డి(పత్తికొండ), దేవినేని ఉమామహేశ్వర రావు(మైలవరం), టి.ప్రభాకర రావు(నందిగామ), ఎన్. ఆనందబాబు(వేమూరు), పయ్యావుల కేశవ్(ఉరవ కొండ), కె. మీనాక్షి నాయుడు(ఆదోని), జె.రంగారెడ్డి(మిర్యాలగూడ), జి.మల్లేష్(బెల్లంపల్లి), వి. యాదగిరిరావు(మునుగోడు), కె.సాంబశివరావు(కొత్తగూడెం), కుమారి బి.చంద్రావతి(వైరా), షేక్ మస్తాన్ వలి(గుంటూరు-ఈస్ట్), జి.కిషన్ రెడ్డి(అంబర్‌పేట), అక్బరుద్దీన్ ఓవైసీ(చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్(యాకుత్‌పురా), మహ్మద్ ముక్తాడఖాన్(కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి(చార్మినార్), మహ్మద్ మౌజాం ఖాన్(బహదుర్‌పురా), అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల(మలక్‌పేట), మహ్మద్ విరాసత్ రసూల్ ఖాన్(నాంపల్లి), శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ)– గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఇటీవల సంభవించిన వరదలలో రాష్ట్రంలోని ఎన్ని గ్రామాలు ముంపుకు గురయ్యాయ;
ఆ) ఇటీవల సంభవించిన వరదలలో రాష్ట్రంలో ఎంత విస్తీర్ణంలో పంటలు నష్టపోయాయి;
ఇ) మానవ వైఫల్యం ఫలితంగా భావిస్తున్న ఈ ఉపద్రవానికి బాధ్యులుగా గుర్తించిన వ్యక్తులు ఎవరు;
ఈ) అందుకు బాధ్యులయిన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలలో 525 గ్రామాలు ముంపునకు గురయ్యాయి.
ఆ) 2,26,092 హెక్టార్ల వ్యవసాయ, ఉద్యానవనాల పంటలకు నష్టం వాటిల్లింది.
ఇ) ఏమిలేదు.
ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR.SPEAKER: One from each Party. One of you either K.E. Prabhakar or Ravula Chandrasekhar Reddy may speak. You choose between yourselves.

ఉ.9.50

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి: సార్, ప్రశ్న రెండు విడతలుగా ఉంది. ఒకటేమో వరదలలో జరిగిన నష్టం గురించి, రెండవదేమో దానికి ఎవరు బాధ్యులు అనేదాని గురించి I put two questions on that. వరదల వల్ల 525 గ్రామాలలో 2 లక్షల 26 వేల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని చెప్పారు. పంట నష్టానికి సంబంధించి

మాత్రమే కాకుండా దాదాపు 5 నుండి 20 అడుగుల లోతు పొలాలలో ఇసుక మేటలు వేశాయి. ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా నష్ట పరిహారం క్రింద రైతుకు రాలేదు.

అదే విధంగా, ఇండ్ల నిర్మాణానికి సంబంధించి 525 గ్రామాలలో ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైనవారు ఇప్పటికీ తాత్కాలిక పునరావాస కేంద్రాలలోనే వుంటున్నారు. నేను ఒక గ్రామానికి సంబంధించి చిన్న *ఉదాహరణ చెబుతాను. నా నియోజక వర్గమైన వనపర్తి పెబ్బేరు మండలంలోని* చిన్న గుమ్మడం అనే గ్రామంలోని ప్రజలు ఇండ్లు కూలిపోయి ఒక గుట్ట మీద ఆరు నెలల నుండి జీవనం సాగిస్తున్నారు. వారు ఇప్పటికీ ఇంకా గుట్టమీదనే ఉన్నారు. మొత్తం వరదల వల్ల నష్టపోయిన 525 గ్రామాలలో పునరావాసానికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

అట్లాగే రాజోళి అనే గ్రామం చేనేత బట్టలకు ప్రసిద్ధి చెందినది. ఇది మొత్తం జిల్లాలోనే చాలా పెద్ద గ్రామం. రాజోళి గ్రామంలోని చేనేత కార్మికులు దేశానికంతటికి బట్టలు తయారు చేస్తే, ఇవ్వాళ వారు *చిరిగిన బట్టలతో గుడారాలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. అక్కడి ప్రజల పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నది. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నదేమిటంటే ప్రభుత్వం గుట్ట మీద జీవనం కొనసాగిస్తున్న వారికైనా ఇప్పటి వరకు కరెంటు ఇవ్వలేకపోయారు. మనమేమో బ్రహ్మాండమైన వెలుగులో అసెంబ్లీని నడుపుకుంటున్నాం. గుట్టమీద ఆరు నెలల నుంచి* తేళ్లతో, పాములతో సహజీవనం చేస్తున్న వారి గురించి ప్రభుత్వానికి కనీసం కనికరం కూడా లేదా? అంతే కాకుండా, ఇప్పటి వరకు మంచి నీటి వసతి కూడా కల్పించలేదు.

మిస్టర్ స్పీకర్: చంద్రశేఖర్ రెడ్డి గారు క్వశ్చన్‌కు సంబంధించి అడగండి.

SRI RAVULA CHANDRASEKHAR REDDY: Sir, I am a bit emotional. ఎందుకంటే నా నియోజక వర్గంలో నేను తరచుగా అక్కడికి వెళ్లి చూస్తే అక్కడ దాతలిచ్చిన లాంతర్లు ఉన్నాయే తప్ప ప్రభుత్వానికి కనీసం అక్కడి ప్రజలకు వెలుతురు కల్పించాలనే ఆలోచన కూడా రాకపోవడం బాధాకరం. అసలు క్వశ్చన్ ఏమిటంటే వరదలలో ఎన్ని గ్రామాలు దెబ్బతిన్నాయి, ఎంత విస్తీర్ణంలో పంట దెబ్బతిన్నదంటే ఫాలో అప్‌గా దానికి సంబంధించిన రిలీఫ్ మెజర్స్ కూడా ఉంటాయని ఆశిస్తాను. అయితే నేను ఈ సందర్భంగా మంత్రిగారిని అడిగేదేమిటంటే ఇసుక మేటలు వేసిన భూముల పరిస్థితి ఏమిటి, ఇండ్ల నిర్మాణానికి సంబంధించి పరిస్థితి ఏ దశలో ఉన్నది? అదే విధంగా తాత్కాలిక పునరావాసాలలో ఉన్న వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి వున్నది. ఇందులో ఖచ్చితంగా నిర్లక్ష్యం జరిగింది. నేను ఉదాహరణకు ఒక్క గ్రామం గురించే చెప్పాను, ఇంకా చెప్పాలంటే అనేకం ఉన్నాయి.

రెండవదేమిటంటే దీనికి సంబంధించి ఎవరైనా బాధ్యులున్నారా, మానవ తప్పిదం ఉందా అని అడిగాను. లేదంటే ఏమైనా చర్యలు తీసుకున్నారా అని అడిగితే సమాధానం "ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు" అంటారు. శ్రీశైలం ప్రాజెక్టులో జి.ఓ.నెం. 107 ద్వారా 834 అడుగుల మేర నీళ్లు నిల్వ ఉంచాలన్న దానికి ప్రభుత్వం 854 అడుగుల నీళ్లు నిల్వ ఉంచడానికి ఒక జి.ఓ ఇవ్వడం వల్ల ఇంత పెద్ద అనర్థం సంబవించిందన్నది నిర్వివాదాంశం. అదే విధంగా, వరదలు సంబవించిన రోజు 884 అడుగుల నీళ్లు నిల్వ ఉన్నాయి. క్రింద ఉన్న నాగార్జునసాగర్‌లో 400 టి.యం.సిలకు గాను 200 టి.యం.సి నీళ్లే నిల్వ ఉన్నాయి. ప్రభుత్వం ముందే శ్రీశైలం ప్రాజెక్టులోని నీటిని క్రింది ప్రాజెక్టుకు రిలీజ్ చేసి ఉంటే జరిగిన ఉపద్రవంలో కొంతైనా తీవ్రత తగ్గేది.

ఇరిగేషన్ మంత్రిగారు శ్రీశైలం వెళ్లి ఒక్క రోజు గేట్లు తెరిపించి ఫోటోలు దిగొచ్చారు. మళ్లీ మరుసటి రోజే ఆ గేట్లను మూసివేశారు.

(శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః చీఫ్ విప్‌గారూ ప్రశ్న చదవండి. ప్రశ్న చదవండి బ్రదర్. మీరు అప్పుడప్పుడు ప్రశ్నలు కూడా చదివి రావాలి. ఎందుకంటే మేం లేచి మాట్లాడగానే అడ్డు తగలడం కాదు.

MR.SPEAKER: Please conclude. Please conclude.

శ్రీ రావుల చంద్రతశేఖర్ రెడ్డిః సార్, నేను కంక్లూడ్ చేసేలోపలే చీఫ్ విప్ గారు అనేక విషయాలు చెబితే వాటిని కూడా నేను ఇంక్లూడ్ చేయాలి కదా? అసలు జరిగిన ఉపద్రవం కేవలం మానవ వైఫల్యం వల్ల జరిగిందని భావించి అందుకు బాధ్యులను గుర్తించారా అన్నది క్వశ్చన్. అదే విధంగా కేంద్ర జల సంఘం వారు మనకు రాబోయే వరదల గురించి హెచ్చరికలు కూడా చేశారు. జల సంఘం ఛైర్‌మెన్ అరుణ్ కుమార్ బి.బి.సితో మాట్లాడుతూ చెప్పిందేమంటే తాను చేసిన హెచ్చరికలను, సూచనలను పాటించి వుంటే ఈ ఉపద్రవం జరిగి ఉండేది కాదని చెప్పిన మాట వాస్తవమా కాదా? దీనికి సంబంధించిన డాక్యుమెంటు కూడా నా దగ్గర ఉన్నది. అదే విధంగా చారిత్రాత్మక వరదలు రాబోతున్నాయని కేంద్ర జల సంఘం ఇంజనీర్ చంద్రం స్వయంగా చెప్పారు. దానికి సంబంధించిన ఆధారాలు నా దగ్గర ఉన్నాయి. అదే విధంగా మంత్రి గారు చెప్పిందేమంటే మేం కేంద్ర జల సంఘం చెప్పిన దానితో విభేదిస్తున్నాం, మాకసలు ఏం సమాచారం రాలేదన్నారు. మళ్లీ వారే సెకండ్ పార్టులో చెబుతున్నదేమిటంటే మాకు ఢిల్లీ నుంచి వచ్చిన ఆదేశాలను అన్ని జిల్లా కలెక్టర్లకు ఫ్యాక్స్ చేశామంటున్నారు. సార్, ఇది బాధ్యత గల ప్రభుత్వం చేసే పనేనా?

శ్రీశైలం ప్రాజెక్టు క్రింద 56 గ్రామాలు మొదటిసారి ప్రాజెక్టు కట్టినప్పుడు నీట మునిగిన గ్రామాలు అంటే పునరావాస గ్రామాలు రెండోసారి కూడా నీట మునిగాయి. గత సమావేశాలలో కూడా వరదల గురించి చర్చ జరిగినప్పుడు నేను చర్చ ఇనిషియేట్ చేస్తూ ఈ అంశాలన్ని చెప్పాను. కాని ఒక్కటి కూడా ఫాలో అప్ యాక్షన్ జరుగలేదు. కనీసం ఇప్పటికైనా పునరావాసం ఎత్తైన ప్రదేశంలో చేయండి. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి మాకు వివరాలు చెప్పండి. వరదల వల్ల రైతులు చాలా నష్టపోయారు. పంటలు దెబ్బతిన్నాయి. ఇసుక మేటలు వేశాయి. విద్యార్థుల చదువులు దెబ్బతిన్నాయి. మహిళా సంఘాలు అప్పులు కట్టలేకపోతున్నారు. (మైకు కట్ అయింది.)

MR.SPEAKER: Yes Rangareddy Garu.

డా. నాగం జనార్ధన్ రెడ్డి(మైకు లేకుండా) ( నాగర్‌కర్నూలు)ః సార్, మంత్రిగారి నుంచి సమాధానం రానివ్వండి.

MR.SPEAKER: No, no, there are seven parties whose members are signatories to this. ముగ్గురు సభ్యులు మాట్లాడిన తర్వాత మంత్రిగారు సమాధానం చెబుతారు. మళ్లీ కావాలంటే మరో ముగ్గురి తర్వాత సమాధానం చెబుతారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, మేం అడుగుతున్న వాటికి ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదు. అలా కాకుండా ఎప్పటికప్పుడు మేం అడిగిన ప్రశ్నలకు మంత్రి గారు సమాధానం చెబితే బాగుంటుంది. ఎందుకంటే మళ్లీ తర్వాత మేం అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి సులువుగా ఉంటుంది. మీరు ఇర్రిలెవెంట్ ప్రశ్నలు అడుగుతున్నారని అంటే కనుక అసలు ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడగడం మానివేస్తారు. అందువల్ల, సమాధానం చెప్పే విధంగా మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

MR.SPEAKER: O.K. Thank you.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ఆరు జిల్లాలలోని తొంభై ఆరు మండలాలలో వరదలు సంభవించాయి. వరదలలో 110 మంది చనిపోయారు. సుమారుగా యాభై వేల పశువులు చనిపోవడం జరిగింది. అరవై వేల ఇండ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. సుమారుగా యాభై వేల ఎకరాలలో పంట కూడా నష్టం జరిగింది. ఇంత పెద్ద యెత్తున ఎప్పుడు కూడా నష్టం జరుగలేదు. బాధితులను ఆదుకునే విషయంలో మన ప్రక్కన ఉన్న కేరళ రాష్ట్రం వరదలలో నష్టపోయిన వారికి వెంటనే రూ.35 వేలు నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. వారికి పునరావాసం నిమిత్తం షెడ్‌లు వేసుకోవడానికి రూ.25 వేలు ఇచ్చారు. అంతే కాకుండా, 1 లక్ష 15 వేల రూపాయలు పెట్టి బాధితులందరికీ ఇండ్లు కట్టించడం జరిగింది. కాని, మన రాష్ట్రంలో మాత్రం ఇప్పటి వరకు కూడా బాధితులకు నష్ట పరిహారం క్రింద రూ. మూడు వేలు, నాలుగు వేల కంటే ఎక్కువ ఇవ్వలేదు. వరదలలో పునరావాసం కోల్పోయిన వారు ఇప్పటికీ డేరాలు వేసుకొని నివాసం ఉంటుంటే అవి కూడా గట్టిగా గాలి వచ్చిందంటే ఎగిరిపోతున్నాయి. మన దేశంలోనే ప్రక్కన ఉన్న కర్నాటక రాష్ట్రం బాధితులకు ఆ విధంగా సహాయక చర్యలు చేపడితే ఇప్పటి వరకు మన ప్రభుత్వం బాధితులకు ఒక్క ఇళ్లు కూడా కట్టించలేని స్థితిలో ఉందంటే ఎంత అన్యాయం. వారి యెడల ప్రభుత్వానికి ఏ రకమైన ఆలోచన ఉ ందో అర్థమవుతుంది. కేంద్రం వరదలలో నష్టపోయిన వారికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తామని ప్రకటించింది. ప్రధాన మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు కూడా జరిగిన నష్టాన్ని జాతీయ విపత్తుగా గుర్తించాలని చెప్పడం జరిగింది. కేంద్రం కూడా వెయ్యి కోట్ల రూపాయలను ఇస్తామని కేవలం అయిదు వందల కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేసింది. ఉన్న 750 కోట్ల రూపాయలు అందిస్తున్నా అవి కూడా ట్రెజరీలో మూలుగుతున్నాయే తప్ప ఇంత వరకు నష్టపోయిన రైతాంగానికి ఎక్కడా ఒక్క పైసా ఇచ్చిన పాపాన పోలేదు. చిన్న, *మధ్య తరగతి వ్యాపారస్థులు వేల రూపాయలు, లక్షల రూపాయలు వరదలలో నష్టపోయారు. వాళ్లు కనీసం బురద నీళ్లను కడుక్కోవడానికి కావలసిన పద్ధతిలో సహాయం అందించలేకపోయారు.*

*ఇక పొలాలకు వెళ్లి చూస్తే పొలాలన్ని ఇసుక మేట వేశాయి. ఒక్కొక్క ఎకరానికి రూ.30 వేలు, 40 వేలు పెట్టుబడి పెట్టినా కూడా సాగుచేసుకునే పరిస్థితి లేదు. అటువంటి దానికి కేవలం రూ.1800 /- ప్రభుత్వం వారు ఇస్తామన్నారు. అవి కూడా ఇప్పటి వరకు ఇవ్వలేదు. గౌరవ రెవెన్యూ మంత్రిగారు మీరు కూడా రైతు కుటుంబం నుంచి* వచ్చిన వారే. ఇస్తామన్న నష్ట పరిహారం కూడా ఇవ్వకపోతే రైతులు ఏ విధంగా వ్యవసాయం చేసుకుంటారు. ప్రక్కన ఉన్న కర్నాటక రాష్ట్రం అంత బ్రహ్మాండంగా బాధితుల గురించి చర్యలు చేపడుతుంటే మనం ఎందుకు చేయలేకపోతున్నాం. మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నది, కేంద్రంలో కూడా యూపీఏ ప్రభుత్వమే అధికారంలో ఉన్నది, అయినా కూడా బాధితులకు సహాయక చర్యలు ఎందుకు చేపట్టలేకపోతున్నాము? కర్నాటక రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వము అధికారంలో ఉన్నది, అయినా కూడా వారు బాధితుల గురించి ఆ విధమైన సహాయక చర్యలు చేపడుతుంటే వారిని చూసైనా మనం నేర్చుకోవాల్సిన

అవసరమున్నది. అందువల్ల వరదలకు గురైన రైతులను, పేదవాళ్లను, వ్యాపారస్తులను, మత్స్యకారులను ఆదుకునే విషయంలో ఇప్పటి వరకు చాలా ఘోరంగా విఫలమయ్యారు. బాధితులు చాలా అన్యాయానికి గురవుతున్నారు. దయచేసి ఇప్పటికైనా మీరు యుద్ధ ప్రాతిపదికపైన సహాయక చర్యలు చేపట్టి వాళ్లకు సహకారం అందిస్తారా లేదా అని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ. 10.00

మిస్టర్ స్పీకర్: మల్లేష్ గారు,

(ప్రతిపక్షపార్టీ సభ్యుడైన డా.నాగం జనార్ధన్‌రెడ్డి గారు మధ్యలో తన స్థానం వద్ద నిల్చొని ''అధ్యక్షా, చాలా మంది సభ్యులు అడిగిన ప్రశ్న ఇది. మంత్రిగారి నుంచి సమాధానాలు రావు, ఉపన్యాసం ఇస్తారు వారు. దయ చేసి సమాధానం చెప్పమనండి'' అన్నారు).

MR.SPEAKER: You have given your suggestion. Yes, Mallesh Garu.

శ్రీ గుండ మల్లేష్: అధ్యక్షా, ప్రకృతి వైపరిత్యాల రీత్యా మన రాష్ట్రం చాలా దురదృష్టకరమైనటువంటి పరిస్థితుల్లో వున్నది. ప్రధానంగా ఈ వరద బీభత్సం మన రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన విషయం తమరికి తెలుసు. నేను ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించేదేమిటంటే, ఇటువంటి సందర్భంలో ఇవాళ మన ప్రభుత్వం కంటే, ప్రజలు ఎక్కువగా స్పందించారు, దాతలు ఎక్కువగా స్పందించి విరివిగా విరాళాలు ఇచ్చారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపార సంస్థలు ఎక్కువగా స్పందించాయి. ప్రజలంతా కూడా విరివిగా సహాయం చేయడమనేటటువంటిది జరిగింది. అయితే, ప్రభుత్వం, కేంద్ర మరియు ఇతర రాష్ట్రాలు ఇచ్చినటువంటి నిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఇచ్చినటువంటి నిధులు కూడా అవినీతిమయమయ్యాయని వివిధ పత్రికల్లో పెద్ద, పెద్ద శీర్షికలు వెలువడ్డాయి. ఈ విషయాలు మంత్రిగారి దృష్టిలో కూడా వున్నాయి. లేవని నేను చెప్పను. అయితే, నేను మనవి చేస్తున్నదేమిటంటే, రాష్ట్రానికి సంభవించిన వరద విపత్తును జాతీయ విపత్తుగా పరిగణించాలని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రిగారే ప్రధానమంత్రిగారిని కలిసి కోరారు. ఇక్కడ వున్నటువంటి అన్ని పక్షాల వారు జాతీయ విపత్తు క్రింద గుర్తించాలని కోరడం జరిగింది. కానీ, వచ్చిన సహాయం సరిపోలేనటువంటి పరిస్థితి వున్నది. సహాయం నేటికి అందక, ఇళ్లు కూలిపోయినటువంటి బాధితులు మళ్లీ ఇళ్లు నిర్మించుకోలేనటువంటి పరిస్థితి వచ్చింది. మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారు. గ్రామాల్లో ఇసుకమేటలు ఏర్పడ్డాయి. రోడ్లకు సంబంధించి, కొన్ని గ్రామాల్లో రోడ్లే వరద నీటికి కొట్టుకొనిపోయాయి. నేను వరద ప్రాంతాల్లో పర్యటించాను. ఆంధ్ర ప్రదేశ్ సైక్లోన్ రిలీఫ్ కమిటీ వాళ్లతో మా పార్టీ తరుపున వరద ప్రాంతాలను పర్యటించాను.

మిస్టర్ స్పీకర్: మల్లేష్ గారు మీరు డైరెక్టుగా ప్రశ్న వేయండి. మంత్రిగారు సమాధానం చెబుతారు.

శ్రీ గుండ మల్లేష్: ఆ కమిటీతో పాటు నేను కూడా మూడు రోజులు వరద ప్రాంతాల్లో పర్యటించి అక్కడే బస చేసాను. అధ్యక్షా, ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవడంలో వైఫల్యం చెందింది. నేను అడిగేదేమిటంటే, కేంద్ర ప్రభుత్వం వరద సహాయం క్రింద ఎంత మొత్తంలో నిధులనిచ్చింది, రాష్ట్ర ప్రభుత్వం ఎంత మొత్తంలో నిధులు ఇచ్చింది, అదే రకంగా వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఎంత మొత్తంలో విరాళాలు వచ్చాయి? ఈ సహాయ చర్యల్లో అవినీతి జరిగిందనేటటువంటి శీర్షికలు పత్రికల్లో వెలువడ్డాయి. దానికి వివరణ ఇవ్వ

వలసిన కనీస బాధ్యత ప్రభుత్వం పైన వున్నది. ఆ వివరణను ప్రభుత్వం ఈ శాసన సభ ముందుంచవల సిందిగా నేను కోరుతున్నాను.

(బి.జె.పి.కి చెందిన ఫ్లోర్ లీడర్, శ్రీ జి.కిషన్‌రెడ్డిగారు, ఎం.ఐ.ఎం.నేత శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు వరద సహాయంపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని వారి స్థానాల్లో నిల్చొని స్పీకర్ గారిని కోరారు)

MR.SPEAKER: One minute. I will give it to you. After three Members speak, let the Minister answer. After that, I will give an opportunity for the remaining. I will give it to you. See, one Member wants that after one Member speaks, the Minister should answer. Then, it will become difficult. There are seven parties. So, after three Members speak, the Minister will answer. Then I will give to other Members.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు, శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి గారు చెప్పినట్టుగా, ఇది రెండు అంశాలకు సంబంధించినది. మొదటిది, రిలీఫ్ మరియు రిహాబిలిటేషన్‌కు సంబంధించి ఒక పార్ట యితే, రెండవ అంశం, ఇలాంటి ఫ్లడ్‌ను మేనేజ్ చేయడంలో ఎక్కడైనా వైఫల్యం వుందా అనేది రెండవది. ఈ రెండు అంశాలు కలిసి ఒకే ప్రశ్న క్రింద రావడం వలన, నిజానికి ఈ సందర్భం కూడా బాగుందని నేను భావిస్తున్నాను.

అసలు ఏమి జరిగిందంటే, ఫ్లడ్స్ వచ్చిన తరువాత, రాజకీయ పార్టీల ద్వారా గానీ, కొంత మీడియాలో వచ్చినటువంటి వార్తా కథనాల ద్వారా గానీ, ప్రభుత్వానికి సరైన సమాచారం రాకపోవడం వల్ల, ఇది ఎవరిదో వ్యక్తులతాలూకు జరిగినటువంటి తప్పిదం అనేటటువంటి అంశాన్ని ప్రొజెక్టు చేయడం జరిగింది. కానీ, దురదృష్టం ఏమటంటే, ఈసారి, ఈ ఫ్లడ్‌ను మేనేజ్ చేసినట్టు, గతంలో ఎక్కడ, ఏ సందర్భంలో, ఎవరు మేనేజ్ చేయనటువంటి గొప్పగా దీన్ని మేనేజ్ చేయడం జరిగిందని నేను మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Let him finish. I will give you an opportunity. Please resume your seat. What the Hon'ble Minister wants to say, let him say. After that, I will give you an opportunity. Please resume your seats. After the Minister finishes, I will give you an opportunity.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఇదే ఫ్లడ్ విషయంలో మనం కర్ణాటక రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకుంటే, కర్ణాటక రాష్ట్రంలో వరదల వల్ల 229 మంది ప్రాణాలు కొల్పోయారు. కర్ణాటక రాష్ట్రానికి దిగువన వున్న మన రాష్ట్రన్ని తీసుకుంటే కేవలం 90 మరణాలతో మనం ఫ్లడ్‌ను నిరోధించగల్గాం.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: One minute Minister garu.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నేను సమాధానం చెప్పేటప్పుడు, సభ్యులు ఈవిధంగా అడ్డుకోవాలని చూస్తే కష్టం. ఒక ప్రధానమైన అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు, ముందుగా నేను చెప్పేది వినండి. తరువాత

ఏమైనా తప్పుంటే చెప్పండి. మీరు అడిగినటువంటి అన్ని అంశాలను నేను పరిగణనలోకి తీసుకున్నాను. నేను చెప్పవలసిన అంశాలు చాలా వున్నాయి.

(ప్రతిపక్షపార్టీ అయిన తెలుగుదేశం సభ్యులు, సర్వశ్రీ డా.నాగం జనార్థన్‌రెడ్డి, రావుల చంద్రశేఖరరెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, కె.ఇ.ప్రభాకర్, దేవినేని ఉమామహేశ్వరరావు, గాలి ముద్దు కృష్ణమనాయుడు, గంగుల కమలాకర్, ఎస్.వేణుగోపాలాచారి, ఎల్.రమణ మరియు ప్రజారాజ్యం పార్టీ గౌరవ సభ్యురాలైన శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి తదితరుల నుంచి సభకు అంతరాయం)

MR.SPEAKER: Again, after the question, I will give you an opportunity.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: నా దగ్గర రికార్డెడ్ ఇన్‌ఫర్మేషన్ వుంది. అంతా వివరంగా చెబుతాను. వినండి. కర్ణాటక రాష్ట్రంలో వరదల వల్ల 229 మరణాలు సంభవించాయి. ఆ రాష్ట్రంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా అక్కడ ప్రభుత్వ వైఫల్యం అని దుమ్మెత్తలేదు. ఎక్కడైనా అన్నట్టు మీరు ఏమైనా చూశారా? ఈ రాష్ట్రంలో, కేవలం ఆంధ్ర ప్రదేశ్ లిమిట్స్‌లో 449 మిల్లీ మీటర్ల వర్షపాతం చొప్పున రోజుకు సగటున మొత్తం ఐదు రోజులు నమోదైంది. ఇది గడచిన పది వేల సంవత్సరాల్లో రాష్ట్రంలో ఎప్పుడు ఒక పరిమితమైన ప్రాంతంలో, ఇంత పెద్ద యెత్తున వర్షపు నీరు నమోదైనటువంటి సందర్భం లేదు. అందుకే దీన్ని మనం అసాధారణమైనటువంటి విపత్తు అని అన్నాం.

మన శాస్త్రవేత్తలు చెబుతున్నదేమిటంటే, దేశంలో అక్కడక్కడ పదివేల సంవత్సరాలకు ఒకసారి ఇటువంటి పరిస్థితి రిపీట్ అయ్యేది వుంటుందని చెప్పారు. అది దురదృష్టవశాత్తు, మనరాష్ట్రానికి చెందిన కర్నూలు జిల్లా కేంద్రానికి పైభాగంలో, కర్ణాటక రాష్ట్రానికి దిగువ భాగంలో వున్న మన రాష్ట్రానికి చెందిన ప్రాంతంలో ఐదు రోజులకు సగటున చూస్తే 449 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డ్ అయింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు గతంలో ఎప్పుడైనా చూశారా? మన రాష్ట్రంలో శ్రీశైలం డ్యామ్ నిర్మాణం చేసినప్పటి నుంచి గానీ, లేదా రాష్ట్రానికి చెందిన, మనదగ్గర వున్నటువంటి గత 135 సంవత్సరాల చరిత్రగల్గిన రికార్డ్‌ను చూస్తే, కేవలం పది లక్షల క్యూసెక్కులకు దాటనటువంటి నీరు వరద వల్ల, ఇన్‌ఫ్లోస్ వస్తే, మ్యాగ్జిమమ్ ఇన్‌ఫ్లో అది. నేడు మన దగ్గర ఈ ఫ్లడ్ ద్వారా వచ్చినది ఇరవై ఐదు లక్షల క్యూసెక్కుల నీరు మన రాష్ట్రానికి వచ్చిందంటే, ఇదే చెబుతుంది, ఇది అసాధారణమైనటువంటి విషయమనేది మనకు తెలుస్తుంది. ఈ అసాధారణమైనటువంటి ఫ్లడ్‌ను మేనేజ్ చేయడానికి ఎంత సక్సెస్‌ఫుల్‌గా చేశామంటే, ముఖ్యమంత్రిగారు ఈ విషయం తెలిసిన తరువాత, రాష్ట్ర సచివాలయంలో అధికారులతో, మంత్రివర్గ సహచరులతో రెండు రోజులు ఇరవైనాలుగు గంటలు బసచేసినటువంటి విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎందుకంటే, ముఖ్యమంత్రిగారితో నేను కూడా రెండు పూర్తి రాత్రులు అధికారులతో సచివాలయంలో ప్రతి గంటకు ఒకసారి సమావేశమైనటువంటి సందర్భాల్లో నేనున్నాను కనుక ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఈ సందర్భంగా, చంద్రశేఖరరెడ్డిగారు చెప్పినటువంటి ఒక విషయాన్ని గురించి నేను చెబుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

సభ్యులకు నేను చెప్పేది వినేందుకు ఓపిక వుండాలి అధ్యక్షా. వారనేదేమిటి, శ్రీశైలం ప్రాజెక్టులో మీరు అదనంగా నీటిని నిల్వ వుంచుకున్నారు, అందువలన కర్నూలు పట్టణం, మిగితా ప్రాంతాల్లో మునక వచ్చేసింద నేటటువంటి భావన ఇప్పుడే కాదు, గతంలో అనేకసార్లు, ఇప్పుడు కూడా ఒక సందర్భంలో ఒక గౌరవ సభ్యుడు మాట్లాడాడు. అయితే, దాన్ని క్లారిఫై చేయడానికి ఎప్పుడు నాకు అవకాశం రాలేదు. మీరు చూడండి. సెప్టెంబర్ 29వ తేదిన కేవలం 80,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మనకు వుండేది. దాన్ని మీరు పరిగణనలోకి తీసు కుంటే, సి.డబ్ల్యు.సి. చెప్పినటువంటి రోజుకు అంటే సెప్టెంబర్, 30వ తేదిన ఒక లక్షా పదహారు వేల క్యూసెక్కుల నీరు రాష్ట్రానికి వస్తుందని సెప్టెంబర్, 30వ తేదిన సాయంకాలం ఏడు గంటలకు సమాచారం వస్తే, కానీ, మనకు వచ్చినటువంటి ఇన్‌ఫ్లోస్ 2,06,061 క్యూసెక్కుల నీరు వచ్చింది. అంటే వాళ్లు చెప్పినటువంటి క్వాంటిటి ఆల్‌మోస్ట్ డబుల్ అయింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుడైన శ్రీ మోత్కుపల్లి నర్సింహులు నుంచి అంతరాయం)

ప్లీజ్, నర్సింహులు గారు ఇది పద్ధతికాదు. ఇది ధర్మం కాదు. ప్రధానమైన ప్రతిపక్షపార్టీ విషయాలను తెలుసుకోవడానికైనా ప్రయత్నం చేయాలి. కావాలంటే, నేను మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. నా సమా ధానమే రాకుంటే, నీవు ఏమి మాట్లాడుతావు. మీ పార్టీ సభ్యులు తప్పుడు ఇన్‌ఫర్మేషన్‌తో ప్రశ్ననడిగారు.

MR.SPEAKER: Please sit down Narsimhulu garu. Listen to the answer properly. Let him complete. I will give you an opportunity.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: మీరు ఎన్నడు కూడా బాధితులకు సహాయం జరగాలనే దాని కొరకు ప్రయత్నం చేశారా? జరిగిన నాలుగు రోజులు ఇది ఎవరి తప్పిదమో అనే దాని మీద తప్ప, వేరే మాట్లాడడం లేదు.

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం మినిస్టర్ గారు. What was Chandrasekhar Reddy's Question? Please see the question Narsimhulu garu. Please resume your seat.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఏనాడు కూడా ఏ విధంగా బాధితులకు సహాయం చేయాలనేదాని గురించిగానీ, ఎలాంటి సహాయం అందించాలనేటటువంటిదాని గురించి మీరు ఆలోచించలేదు.

దయచేసి అంతరాయం కల్గిస్తే నేను ఊరుకోను అధ్యక్షా. ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సినటువంటి అవసరం వుంది.

అక్టోబర్ ఒకటవ తేదిన ఉదయం 6.00 గంటలకు, 3,17,000 క్యూసెక్కుల నీరు వరదల వల్ల రాష్ట్రానికి వస్తుందని సి.డబ్ల్యు.సి. చెప్పింది. కానీ, అప్పటికే మన రాష్ట్రానికి వస్తున్నటువంటి వరద ఇన్‌ఫ్లోస్ చూస్తే 6,38,000 క్యూసెక్కుల నీరు.

అధ్యక్షా, అదే అక్టోబర్ రెండవ తేదీన చూస్తే, 10,98,000 క్యూసెక్కుల నీరు వస్తుందని సి.డబ్ల్యు.సి. చెప్పింది కానీ, మనకు వచ్చినటువంటి నీరు 15,60,533 క్యూసెక్కులు వచ్చింది.

MR.SPEAKER: Please listen to him properly, then you can talk. I will give you an opportunity.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయినటువంటి తెలుగుదేశం పార్టీ సభ్యులైన సర్వశ్రీ కె. దయాకర్‌రెడ్డి, గాలి ముద్దుకృష్ణమనాయుడు, మోత్కుపల్లి నర్సింహులు, దేవినేని ఉమామహేశ్వరరావు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, ఎల్. రమణ మరియు తదితర సభ్యుల నుంచి, మరియు ఎం.ఐ.ఎం.నేత శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ, ప్రజారాజ్యం పార్టీ సభ్యురాలైన శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి మరియు బి.జె.పి.ప్రతిపక్షనేత శ్రీ జి.కిషన్ రెడ్డిల నుంచి సభకు అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఈ వివరాలు ఎందుకు చెబుతున్నానంటే, ఇంతకు ముందే చంద్రశేఖరరెడ్డి గారు అన్నారు. ఏమిటంటే, ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టులో వుండే నీటిని మేనేజ్ చేయడంలో తప్పటడుగులు వేసిందనే విధంగా మాట్లాడారు. ఇప్పుడే కాదు గతలో కూడా మాట్లాడారు. అది కాదు చంద్రశేఖరరెడ్డి గారు. మీరు గతంలో వున్న రికార్డును పరిశీలించండి. మన దగ్గర వున్నటువంటి, శ్రీశైలం ప్రాజెక్టులో వున్నటువంటి నీటి లెవెల్స్ 29వ తేదిన 884.20 అడుగుల నీరు లెవెల్ మొదట, ఈ వార్నింగ్ వచ్చినప్పటికి వుండేది. దాన్ని అలా, మనం తగ్గించుకుంటూ 881.00 అడుగుల వరకు లెవెల్స్‌ను తగ్గించగల్గాం. అక్టోబర్ రెండవ తేది, ఉదయం 6.00 గంటలకు సుమారు నాలుగు అడుగుల నీటిని మనం విడిచిపెట్టినందున, వరద ఉధృతిని మనం నిరోధించగల్గినామనే విషయాన్ని నేను మీకు మనవి చేస్తున్నాను. ఈ లెవెల్, నాలుగవ తేదీ వచ్చేసరికి 895.60 అడుగులకు చేరిందనే విషయాన్ని కూడా మీకు నేను మనవిచేస్తున్నాను.

ఈ సందర్భంగా, ఒక విషయాన్ని చంద్రశేఖరరెడ్డి గారికి మనవి చేస్తున్నాను. ఏమిటంటే, మీరను కుంటున్నట్టుగా, శ్రీశైలం రిజర్వాయర్‌లోని బ్యాక్ వాటర్ వల్ల కర్నూలు పట్టణం, తదితర ప్రాంతాలు మునిగిపో లేదనేటటువంటి విషయాన్ని మీరు ఇప్పటికైనా తెలుసుకోవాలని నేను మనవి చేస్తున్నాను. మీరు అనేక సార్లు ఈ విషయాన్ని సభలో ప్రస్తావన చేస్తున్నారు. దయచేసి మీరు కరెక్ట్ చేసుకొండి. కర్నూలు పట్టణం మునిగిపోవ డమనేది, హంద్రీ నదికి వచ్చినటువంటి వరద నీరు..............

ఉ.10.10

కర్నూలు మునిగిపోవడమనేది హంద్రీకి వచ్చినటువంటి నీరు కేవలం 50 వేల క్యూసెక్‌లు అయితే మాత్రమే ఈజీగా discharge అయ్యే అవకాశం ఉంది. 2 లక్షల క్యూసెక్‌లు వచ్చింది, ఏమి అవుతుంది మీకు? నీరు అంతా స్టాగ్‌నేట్ (నిలిచిపోయింది) అయింది. మీరు ఒక లెవల్‌లో తీసుకోండి రికార్డ్స్. మీరు శ్రీశైలం డ్యాం దగ్గర లెవల్ పెరుగుతున్నప్పుడు కర్నూలు పట్టణములో లెవల్ తగ్గినటువంటి సందర్భాలు నమోదైనాయని నేను మీకు మనవి చేస్తున్నాను. శ్రీశైలం నుంచి కర్నూలుకు 130 కిలో మీటర్లు దూరంగా ఉంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మంత్రి గారు fieldకు వెళ్లలేదు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః అధ్యక్షా, మంత్రి గారు అసత్యాలు చెబుతున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, ఈ దూరంలో 25 అడుగుల లెవల్ తేడా ఉందని ఈ సందర్భంగా నేను మీకు తెలియజేసున్నాను. మీరు mis-conception లో ఉన్నారు. ఇది శ్రీశైలం డ్యాం దగ్గర నుంచి బ్యాక్ వాటర్ మొన్న సందర్భములో కూడా 25 లక్షల క్యూసెకులు వచ్చినప్పుడు కూడా కర్నూలుకు వచ్చినటువంటి మునక అనేది కేవలం కర్నూలు పట్టణము మధ్యలో నుంచి పోతున్నటువంటి నది 2 లక్షల క్యూసెకుల ఫ్లో రావటం వల్ల జరిగిందే తప్ప ఇంకొక్క కారణం కాదని ఈ సందర్భంగా నేను పెద్దలకు మనవి చేస్తున్నాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, ఈవేళ మేము మేనేజ్ చేసినటువంటి సిస్టమ్ అధ్యక్షా ఇది మాకు చాలా గౌరవంగా ఉందని నేను మనవి చేస్తున్నాను. 25 లక్షల క్యూసెక్స్ వస్తే క్రింద సముద్రం వరకు ప్రకాశం బ్యారేజ్ నుంచి క్రిందన 11 లక్షల క్యూసెకుల కంటే ఎక్కువ విడిచి పెట్టిన సందర్భం లేదు. కాని, నేడు ఇన్ని లక్షలు వస్తే సిస్టమేటిక్‌గా శ్రీశైలం డ్యాం దెబ్బతినకుండా, నాగార్జున డ్యాం దెబ్బతినకుండా, ప్రకాశం బ్యారేజ్ క్రింద ఉన్నటువంటి bunds ఏమి తెగిపోకుండా మేనేజ్ చేసినటువంటి సందర్భాన్ని మీరు అభినందించాల్సింది పోయి ఇదేదో మానవ తప్పిదమని రాజకీయాల కోసం తాపత్రయపడ్డారే, ఇది చాలా అభ్యంతరకమైనదని నేను మనవి చేస్తున్నాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: Let him conclude. I will give you an opportunity.

రెండు రాత్రులు అధికారులందరూ, ఈ రాష్ట్రం ప్రభుత్వంలో ఉన్న చీఫ్ సెక్రటరీ నుంచి క్రింద లస్కర్ వరకు అహోరాత్రులు కష్టపడితే దానిని అభినందించడానికి భిన్నంగా మీరు విమర్శించడమనేది చాలా తప్పిదమని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీశైలం డ్యాం కాంక్రీట్ డ్యాం అధ్యక్షా, ప్రమాదం లేదు. నాగార్జున సాగర్ masonry dam అధ్యక్షా, earth bunds ఉన్నాయి. ప్రమాదం ఉంది మాకు తెలుసు. బిక్కు బిక్కు మంటూ ప్రతి రాత్రి గడిపినాం. చాలా సిస్టమేటిక్‌గా ప్రతి నిమిషం మానిటరింగ్ చేశాం. సెక్రటరీ గాని, చీఫ్ సెక్రటరీ గాని, ప్రిన్సిపల్ సెక్రటరీ గాని, మినిస్టర్, ఇరిగేషన్ డిపార్టుమెంట్ గాని చీఫ్ మినిస్టర్ వద్ద కూర్చొని ప్రతి నిమిషం ఇంజనీరింగ్ చీఫ్ నుండి, లస్కర్ వరకు బ్రహ్మాండంగా పని చేయడం వల్లనే ఈవేళ మనం తగ్గించి గెలిచినాం. ప్రపంచంలో మీరు చూసి ఉంటారు, ఇటువంటి అరుదైన సంఘటనలు జరిగినప్పుడు వేలాది మరణాలు జరిగినాయి. మన ముందు ఇదే సందర్భంలో కర్ణాటకలో 270 మంది చనిపోయినారే, ఈ రాష్ట్రంలో 25 లక్షల క్యూసెక్లు వస్తే కేవలం 95 కు పరిమితం అయినటువంటి దీనిని ఈ ప్రభుత్వం తాలుక ఘనత అని మీరు అంగీకరించలేరా అని నేను

అడుగుతున్నాను. కేవలం విమర్శలకు ఇది ప్రభుత్వం తప్పిదమని నచ్చచెప్పడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారే, ఒక విషయాన్ని నేను అంగీకరిస్తాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఒక విపత్తు జరిగినప్పుడు అనేక వర్గాలు, అనేక కుల వృత్తులు, అనేక సెక్షన్స్ సిబ్బంది ఇబ్బంది పడుతాయనేది మీరు చెప్పేది ఏమిటి, ప్రపంచ చరిత్ర చెబుతుంది. మొన్న అమెరికాలో జరిగిన తుఫాన్‌లలో దెబ్బతినటువంటి పరిస్థితులు కూడా ఈ మాదిరిగానే ఉన్నాయి. అయితే ప్రభుత్వాలు తీసుకున్న కార్యక్రమాలు వీలైనంత వేగంగా చేయాలనే దాంట్లో నాకు ఏమి అభ్యంతరం లేదని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, వారు ఈ క్వశ్చన్ వేయడం మంచిదేనని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః అధ్యక్షా, ఇప్పుడు మీరు ఏమి చేశారు? మంత్రి గారు ఒక గ్రామానికైనా వెళ్లారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, ప్రభుత్వ సమర్థత, ఇలాంటి అసాధారణమైనటువంటి సందర్భాలలో చెప్పుకోవడానికి అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. వారు ఇళ్ల గురించి అడిగారు మహబూబ్ నగరంలో ఇతర ప్రాంతాలలో ల్యాండ్ acquire చేయడానికి సుమారు 50 కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, 50 కోట్ల రూపాయలు వీళ్ల జేబులలో వేసుకున్నారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః అధ్యక్షా, మంత్రి గారు అవాస్తవాలు చెబుతున్నారు.

MR. SPEAKER: Listen to him. What is this?

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, colonies being relocated 65. ఇవి చాలా వరకు land identification 59 గ్రామాలలో చేయడం జరిగింది. ఇది చాలా వరకు ప్రోగ్రెస్‌లో ఉంది. ఇళ్ల నిర్మాణం చేయడమనేది చాలా కష్టమైన కార్యక్రమం. అందుకే ప్రభుత్వం NGOs ను కూడా చాలా మందిని invite చేయడం జరిగింది.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: I will give you an opportunity. Please resume your seats.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, ఇళ్ల నిర్మాణం చేసే కార్యక్రమం తప్పకుండా పూర్తి అవుతుంది. ఈ వరదలలో ఇళ్లు కోల్పోయిన ఏ ఒక్కరిని కూడా విడిచి పెట్టకుండా ఇళ్లు కట్టే కార్యక్రమం ప్రభుత్వం పూర్తి చేస్తోంది. దీనికి ఒక రూపాయి కూడా లోటు లేకుండా ఇచ్చే కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. 68 వేల రూపాయల unit cost శాశ్వతమైన ఇంటికి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. చాలా

ప్రాంతాల్లో నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ ముందుకు వచ్చాయి. ఆ స్వచ్ఛంద సంస్థలకు కూడా అప్పజెప్పాం. ఆ సంస్థలు కూడా చాలా చిత్తశుద్ధితో పనిచేశాయి. గౌరవ సభ్యులు, శ్రీ మల్లేష్‌గారు చెప్పినట్టు పెద్దయెత్తున ప్రజలు కూడా వరద సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. వారికి కూడా ప్రభుత్వం తరుఫున ధన్యవాదాలు తెలియజేస్తాం. మానవత్వం కల్గినటువంటి సమాజం మనది కనుక వారు చేసిన సహాయాన్ని కూడా ప్రభుత్వం గుర్తుపెట్టుకుంటుంది. వారిని ప్రభుత్వం అభినందిస్తున్నదనే విషయాన్ని ఈ సందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వరద సహాయంపై గౌరవ సభ్యులు ఎన్ని ప్రశ్నలు వేసినా, ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసిందని సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాననే విషయాన్ని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: There are lot of other questions. Give scope for them.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

After their round, I will give it to you. It is not correct. Let them finish. Let the other three to four parties finish their round. The Minister will answer. Then I will give it to you. Prabhakar Garu, please resume your seat. Let the Minister answer. I will give you an opportunity. Yes, Kishan Reddy Garu.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈరోజు మంత్రిగారి ఉపన్యాసం అంటే ప్రశ్నకు జవాబు అనుకొండి అది. విన్న తరువాత నేను నవ్వాలో, ఏడ్వాలో తెలియనటువంటి పరిస్థితి నిజంగా నాకుంది.

(సభలో నవ్వులు)

ఈరోజు కర్నూలు జిల్లాకు చెందినటువంటి రైతులు, ఎవరైతే వరద బాధిత రైతులున్నారో, వాళ్ల '''చలో అసెంబ్లీ ''పేరుతో వందలాది మంది ప్రజలు నగరానికి వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి జనరల్ సెక్రటరి, ప్రభుత్వ వైఫల్యం మీద ఆమరణ నిరాహరదీక్ష కర్నూలు నగరం బొడ్డున చేస్తున్నాడు.

అధ్యక్షా, ఈరోజు చాలా విచారకరమైనటువంటి పరిస్థితి వరద ప్రాంతాల్లో నెలకొనివుంది. ఎన్.జి.వోస్.ను పిలుస్తున్నామని మంత్రిగారు ఇప్పుడు చెప్పారు. కనీసం ఎన్.జి.వోస్. వరద ప్రాంతాల్లో సహాయం చేయడానికి వస్తే, వారితో కో ఆర్డినేషన్ కూడా ప్రభుత్వం చేయలేకపోయింది. ముఖ్యమంత్రిగారు మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో ఏమిచెప్పారంటే, మీ జిల్లాకు నష్టం ఎక్కువగా జరగలేదు, కర్నూలు జిల్లాకు ఎక్కువ నష్టం సంభవించిందని చెప్పారు.

అధ్యక్షా, ఈ విషయాన్ని మనం శాసనసభలో కూలంకషంగా చర్చించకపోతే, ప్రజల్లో మనపై తప్పకుండా దురభిప్రాయం ఏర్పడుతుంది. ఇది లక్షలాది మంది ప్రజలకు సంబంధించినటువంటి విషయం. మన రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడు లేనంతగా వరదలు వచ్చినాయనే విషయాన్ని గౌరవ మంత్రిగారే స్వయాన చెప్పారు. అసలు ఈ ప్రభుత్వానికి వరదలపై సరైనటువంటి అవగాహన లేదు. ముఖ్యమంత్రిగారేమో ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చేయలేదు, భగవంతుడే కాపాడాలనేవిధంగా చెప్పారు. మరొకవైపు మంత్రిగారు మేము

సమర్థవంతంగా వరదలను ఎదుర్కొన్నామని చెబుతున్నారు. పరస్పరవిరుద్ధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ముఖ్యమంత్రిగారు టి.వి.ల్లో చెప్పారు. వరదలు వస్తున్నాయి, మేమేమి చేయలేం, ఆ దేవుడే రక్షించాలి, మీరు కూడా చూసుకోవాలనేటటువంటి విషయాన్ని నేను ఈ సందర్భ ంగా గుర్తు చేస్తున్నాను. కృష్ణా నది, కుందూ నది, హంద్రీ, తుంగభద్ర నది లాంటి అనేక నదీపరివాహక ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో ఇప్పటికీ ఇసుకమేటలున్నాయి. ప్రభుత్వం ఇంతవరకు ఎన్ని ఎకరాల్లో ఇసుకమేటల్ని తొలగించిందో చెప్పమనండి అధ్యక్షా.

అధ్యక్షా, ఈరోజున స్వచ్ఛంద సంస్థలు వరద సహాయం చేయడానికి ముందుకు రానట్లైతే, ఈ ప్రభుత్వం వరద బాధితులకు ఆరోజున కనీసం తిండి పెట్టలేనటువంటి పరిస్థితిలో వుంది. ఈ ప్రభుత్వం వరద ప్రాంతాల్లో కనీసం తాత్కాలిక చర్యలనైనా చేయలేదు. ఎన్ని ఎకరాల్లో ఇంతవరకు ఇసుకమేటల్ని తొలగించారో చెప్పవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, కర్ణాటక రాష్ట్రం నుంచి వరద ముప్పు వుందని తెలిసిన తరువాత కూడా ఈ ప్రభుత్వం శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సకాలంలో నీరు ఎందుకు దిగువకు విడుదల చేయలేకపోయిందో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం తప్పించుకోవాలని చూడొద్దని కూడా నేను మనవి చేస్తున్నాను. ఈరోజు సర్వే కూడా తూతూ మంత్రంగా చేసింది ఈ ప్రభుత్వం. వరద వచ్చి ఇప్పటికి ఐదు నెలలు పూర్తికావస్తోంది. ఇంతవరకు రైతులకు ఏ రకమైనటువంటి సహాయం ప్రభుత్వం అందివ్వలేదనే విషయం వాస్తవం కాదా అనే విషయాన్ని మంత్రిగారు చెప్పవలసిన అవసరం వుంది. వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ షికార్, మంత్రివర్గ సభ్యుల బోట్ షికార్ చేశారే తప్ప ఇంతవరకు ఎటువంటి వరద సహాయం బాధితులకు అందలేదనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: Please conclude Kishan Reddy garu.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈరోజన నేను ప్రభుత్వాన్ని కోరేదొక్కటే. ఏమిటంటే, వరద ప్రాంతాల్లో పంట నష్టంక్రింద వరి పంట వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి నలభై వేల రూపాయలు, అలాగే, మిరప, చెరుకు, పొగాకు, ప్రత్తి లాంటి పంటల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి ముప్పై వేల రూపాయలు, జొన్న, మొక్కజొన్న, పెసర, శనగ, ప్రొద్దుతిరుగుడు, కంది పంటల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు పది వేల రుపాయలు నష్టపరిహారం క్రింద ఇవ్వాలని అన్ని రాజకీయపార్టీలు ప్రభుత్వాన్ని కోరాయి. ప్రభుత్వం దానిపై ఏమి చర్య తీసుకున్నదో తెలియజేయాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా తీసుకున్న పంట ఋణాల విషయంలో, ఋణాలను మాఫీచేసేందుకు ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుందోకూడా తెలియజేయాల్సినటువంటి అవసరం వుంది. అదేవిధంగా ఈరోజు ప్రభుత్వాన్ని నేను కోరేదేమిటంటే, మహబూబ్‌నగర్ జిల్లా రాజోలి లాంటి ప్రాంతాల్లో చేనేత కార్మికులు పూర్తిగా నష్టపోయారు. ఈరోజున ఈనాడు లాంటి అనేక నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్, ఆ యొక్క చేనేత కార్మికులను ఆదుకుంటున్నాయి. కనీసం ప్రభుత్వం ఇంతవరకు వరద ప్రాంతాల్లో కూలిపోయినటువంటి స్కూల్ భవనాన్ని కూడా నిర్మించలేదు. కాబట్టి ప్రభుత్వం చేనేత కార్మికులను ఏ విధంగా కూడా ఆదుకోలేకపోయింది. కావున, ప్రభుత్వాన్ని నేను ఒకటే కోరుతున్నాను, ఏమిటంటే, వరద ప్రాంతాల్లో రైతులకుగానీ, గ్రామీణ చేతి వృత్తుల వారికి గానీ, ఈ ప్రభుత్వం ఇంతవరకు ఏ రకమైనటువంటి సహాయాన్ని అందించిందో చెప్పవలిసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వరద సహాయాన్ని బాధితులకు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందింది.

ఈరోజున మంత్రిగారు ఈరకంగా ప్రభుత్వాన్ని సమర్థించుకుంటున్నారు. చివరగా ఒకటే విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను.

అధ్యక్షా, గేటుకు ఎదురుగానే ఒక బోర్డ్ వుంది. ముఖ్యమంత్రిగారు అసెంబ్లీ నుంచి ఆ బోర్డ్ నుండే లోపలికి వస్తారు, బయటకు వెళ్తారు.

ఉ.10.20

ఆ గేటు వద్ద "కాంగ్రెసు నాయకులము అభినందిస్తున్నాము." అని ఒక బోర్డు పెట్టారు.* మంత్రులు జ్ఞాపకం పెట్టుకోండి చాలు.

MR.SPEAKER: This is not going on record.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, I am just asking a few specific questions. I hope the Hon'ble Minister gives his answer to my questions rather than a political speech.

I would like to know about the number of families who were paid the exgratia for the death of their dear ones. I would also like to know the district wise details of the amount being paid to the damaged houses - full or partial and for clothing. I would also like to know about status of one lakh IAY houses that were sanctioned. What is the progress of constructions of the houses district wise? How many affected petty traders and small businessmen as well as fishermen and handloom weavers were provided assistance and bank loans district wise?

I would like to know till date, how many houses have been constructed and how many houses have been completed and what is the target of the Government? I would also like to know out of the total flood victims, how many Muslims are the victims? What is the effect of that? How many Muslim houses and shops were damaged? Lastly, I would like to know about the central assistance and the promise made by the Prime Minister and UPA Chairperson Smt.Sonia Gandhi. What was the amount which was requested by the State Government? How much of the amount was sanctioned by the Central Government and how much of amount has been released by the Central Government and what is due?

Lastly, I would like to know about the flood affect on agriculture land. How much crop has been damaged? The Government had also announced that the banks would give loans to the flood affected victims. I would like to know about the details of flood victims who had been given assistance by the bank. How many persons have been given the bank loans? In Kurnool the low lying area belongs to the Muslims, but till today money has not been paid to the damaged houses. If paid, how much of money has been paid to them? According to my survey, 300 shops of Muslims were

---

* Expunged as ordered by the Chair

damaged. How many damaged shops have been paid money< I would like to know all these details.

శ్రీ షేక్ మస్తాన్‌వలీ : అధ్యక్షా, మొన్న వచ్చిన వరదలు భారతదేశంలోనే కనీ వినీ ఎరుగని, ఊహించలేని వరదలు. దీనిని ఒక మానవీయ దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా బాధితులె వరైతే ఉన్నారో వారిలో ఆశలు చిగురించే విధంగా, వారిలో స్థైర్యాన్ని ఇచ్చే చర్చ ఇక్కడ జరగాలి తప్ప ఆ బాధి తులు మరింత దిగజారిపోయే విధంగా చర్చ జరగకూడదని నా వ్యక్తిగత అభిప్రాయం. ఈ వేళ గుంటూరు జిల్లాలో దాదాపు 18 మండలాలకు సంబంధించి రమారమి 18 వేల హెక్టారులలో నష్టం వచ్చింది. దాదాపు రూ.6.5 కోట్ల నష్టం జరిగితే ఇప్పటివరకూ రూ.4.5 కోట్లు నష్టపరిహారం మాత్రమే ఇచ్చిన పరిస్థితి. ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం రేయింబవళ్లు అక్కడుండి ఒక్క ప్రాణం కూడా నష్టం కాకుండా సహాయపడిన పరిస్థితి వుంది. అయితే దురదృష్టం ఏమిటంటే, కొందరు ప్రైవేటు వ్యక్తులు కృష్ణా బ్యారేజి ఆయకట్టు గాని, రేపల్లె మండలం ఆయకట్టు నది మధ్యలో ఉన్న స్థలంలో మేము వెళ్లి చూసినపుడు, అరకిలోమీటరు దూరంలో చెరువులు వేసిన పరిస్థితి చూశాము. ఆ నది నుంచి కాలవలోకి నీరు ఏదైతే ప్రవహి స్తోందో దానిలో కొందరు పెద్ద వాళ్లు పైపులు వేసి వ్యవసాయానికి నీళ్లు తీసుకువెళ్లే పరిస్థితి వుంది. ఇదే విష యాన్ని మేము డిడిఆర్‌సిలో చర్చించడం కూడా జరిగింది. అటువంటి ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా వుంటే దీనిని మనం జాతీయ విపత్తుగా ప్రకటించాము కాబట్టి వారిపై ఏమి చర్యలు తీసుకున్నారు? తీసుకోకపోతే తగు చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి : అధ్యక్షా, ఈ రోజు మంత్రి గారు సమాధానం ఇస్తూ, వరద సహాయం చాలా గొప్పగా చేశామని చెబుతున్నారు. ఈ సమాధానం వాస్తవ విరుద్ధంగా వుంది అధ్యక్షా. వరదలలో రైతు లను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందింది. వరదలు వచ్చి 6 నెలలు అవుతున్నా ఇప్పటి వరకూ రైతులకు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా సహాయం అందలేదు. ఎంత ఘోరమైన పరిస్థితిని రైతులు ఎదుర్కొంటున్నారంటే – ముఖ్యంగా కర్నూలు జిల్లాలో నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం కుందూ నదీ పరీవాహక ప్రాంతంలో వరి పంట వేశారు, పత్తి పంట వేశారు. ఎకరాకి రూ.40 వేలు, 50 వేలు పెట్టుబడి పెట్టి, చివరకు కోతకొచ్చే టైములో వరదలొచ్చి, ఆ పొలాల్లో మేము బోట్లు వేసుకుని తిరిగాము. అంత ఎత్తున నీళ్లువ చ్చాయి. అటువంటి పరిస్థితిని రైతులు ఎదుర్కొంటే ఇప్పటి వరకూ రైతులకు ఒక్క రూపాయి కూడా రిలీజు చేయలేదు.

అదే విధంగా కర్నూలు జిల్లాకు వరదసాయంగా ఇన్‌పుట్ సబ్సిడీ రూ.35 కోట్లు రిలీజు చేశామన్నారు. అది కూడా ట్రెజరీ నుంచి రిలీజు చేయలేకపోతున్నారు. పశువులకు మేత లేదు అధ్యక్షా. ఈ నష్టపరిహారం కోసం జిల్లా నుంచి రిజల్యూషను పాస్ చేసి పంపిస్తే, కనీసం పశువులకు మేత నిమిత్తం కూడా ఒక్క రూపాయి కూడా సహాయం అందలేకపోయింది. కర్నూలు జిల్లాలో 77,600 హెక్టార్ల పంట నష్టం జరిగింది. ఎప్పటి లోగా ఈ పంట నష్టపరిహారాన్ని అందిస్తారు? రైతులకు ఎకరాకు రూ.40 వేల పైచిలుకు నష్టం వస్తే వారికి భిక్షం వేసి నట్టు కేవలం రూ.1500 లేక రూ.2000 ఇస్తామంటే, నేను ముఖ్యమంత్రి గారిని అడిగితే, గతంలో ఏ విధంగా ఇచ్చామో అదే విధంగా ఇస్తామంటున్నారు. గతంలో పరిస్థితి ఏమిటి, ఇప్పటి పరిస్థితి ఏమిటి? గతంలో కిలో బియ్యం రేటెంత? కిలో కందిపప్పు రేటెంత? ఇప్పుడెంత? కాబట్టి ప్రస్తుత పరిస్థితిని బట్టి ఎకరానికి రూ.10 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని నేను కోరుతున్నాను. అలాగే ఈ రోజు పునరావాసం కల్పించడానికి ఎంత ఎమౌంటు రిలీజు చేశారు జిల్లాకు? ఎన్‌జీవోలను సహాయం అడుగుతామన్నారు మంత్రి గారు. అధ్యక్షా, రాష్ట్రం

అంతా రాలేదు వరదలు. కేవలం రెండు మూడు జిల్లాలలోనే వచ్చాయి. రెండు మూడు జిల్లాలలో వచ్చిన వరద లకే సహాయం అందించలేని ప్రభుత్వం రేపు ఎప్పుడైనా మొత్తం రాష్ట్రం అంతా వరదలు వస్తే ఏ విధంగా ఆదు కుంటుందని ప్రజలు ఆందోళన పడుతున్నారు అధ్యక్షా.

అదే విధంగా ఈ రోజు మాట్లాడినవాళ్లు 854 లెవెల్ జీవో ఇవ్వడం వల్ల కర్నూలుకు వరదలు వచ్చా యంటున్నారు. అది వాస్తవం కాదు అధ్యక్షా. శ్రీశైలం రిజర్వాయరు కట్టేటప్పుడే దానిని డిజైన్ చేసిందే 854 లెవెల్కు. గతంలో దానిని తగ్గిస్తే మళ్లీ రాజశేఖర రెడ్డి గారు ఆ లెవెల్కు జీవో ఇచ్చారు. అంతే తప్ప 854 లెవెల్ వల్ల వరదలు వచ్చాయన్నది అవాస్తవం.

అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వెంటనే రైతులను ఆదుకోండి. ఎకరాకు రూ.10 వేల చొప్పున నష్ట పరిహారం ఇచ్చి, ట్రెజరీలో వున్న రూ.35 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని రిలీజు చేయాలని, పునరా వాసం కింద వెంటనే నిధులను రిలీజు చేయాలని కోరుతున్నాను.

•డా. జయప్రకాశ్ నారాయణ (కూకట్‌పల్లి) : అధ్యక్షా, నిర్దిష్టమైన ప్రశ్నలు అడుగుతాను. ఒకటి – మంత్రి గారి సమాధానంలో 50 వేల క్యూసెక్కుల ప్రవాహం అయితే హంద్రీలో సులభంగా వెళ్లిపోతుంది, 2 లక్షల క్యూసెక్కులు వచ్చిందని అన్నారు. కొందరు ఇంజనీర్లు ప్రతిపాదించింది ఏమిటంటే, కర్నూలు నగరంలోకి హంద్రీ రావాల్సిన అవసరం లేకుండా కర్నూలు నగరంపైనే మీరు హంద్రీని డైరెక్టుగా తీసుకుపోయి తుంగభ ద్రలో కలిపే ఏర్పాటు చేస్తే, కర్నూలుకు భవిష్యత్తులో ముప్పు తప్పుతుంది అని. అలాంటి ప్రతిపాదన ఏదైనా పరిశీలిస్తారా?

ఉ.10.30

రెండవది, ఈ రోజు మంత్రి గారు నిర్దిష్టమైన ఫ్లోస్, లెవల్స్ వివరాలు ఇచ్చారు. అక్టోబరు ఒకటవ తేదీ రాత్రి 887 అడుగుల నీటి మట్టం శ్రీశైలంలో ఉంది. అప్పటికే కర్నూల్ నగరంలో ముంపుకుగురైన ప్రాంతాల్లోకి 15 అడుగుల నీరు వచ్చింది. అక్టోబర్ రెండవ తేదీ ఉదయం శ్రీశైలంలో 894.5 అడుగుల నీరు వచ్చింది. 7.5 అడుగులు పెరిగింది. కానీ కర్నూల్‌లో నీరు తగ్గడం ప్రారంభించింది. శ్రీశైలంలో డ్యామ్ లెవల్‌కి కర్నూల్లోని ఫ్లడ్ కి సంబంధం లేదన్నది స్పష్టం. కానీ, రేపు ప్రొద్దున ఇటువంటి ప్రమాదం రావచ్చు. ఆనాడు ప్రతి గంట ఏమి జరిగింది? ఎంత నీటిని రిలీజ్ చేశారు? నీటి మట్టం ఏ లెవల్లో ఉంది? ఫ్లడ్ లెవల్ ఎంత ఉంది? భవిష్యత్తులో ఏమి చేయాలి? వంటి విషయాలపై శ్వేత పత్రాన్ని రిలీజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మంత్రి గారు చెప్పినట్లు, చరిత్రలో ఎప్పుడూ రాని విధంగా 25లక్షల క్యూసెక్కుల నీరు వచ్చింది. అదే విధంగా భవిష్యత్తులో రాదనడానికి వీల్లే లేదు. పది లక్షల క్యూసెక్కులకు మించి మనం ప్రకాశం బ్యారేజీకి, లేకపోతే, నాగార్జునసాగర్ క్రిందకు, నీటిని విడుదల చేస్తే, ప్రమాదం వచ్చే పరిస్థితి వుంటే మాత్రం భవిష్యత్తు ప్రమాదకరం. Long term flood proofing 25 లక్షల క్యూసెక్కులు, ఈసారి మళ్లీ నీరు వచ్చినా, కృష్ణా నదీ ప్రవాహంలో ఇక మా కరకట్లు బ్రహ్మాండముగా ఉంటాయి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ప్రమాదం ఉండదన్న

• An asterisk before the name indicates confirmation by the Member.

పరిస్థితి కల్పిస్తారా? షార్ట్ టర్మ్ రిలీఫ్ పేరుతో ప్రభుత్వం బాగా చేసింది, స్వచ్ఛంద సంస్థలు బాగా చేశాయి. కొన్ని కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నా తాత్కాలిక సహాయం బాగా అందింది. దీర్ఘకాలిక సహాయంలో చాలా ఇబ్బందులు ఉన్నా తాత్కాలిక సహాయం బాగా అందింది. దీర్ఘ కాలిక సహాయంలొ చాలా ఇబ్బందులు ఉన్నాయి. భూమి కోతకు గురైన రైతులు, ఇసుక మేట వేసిన రైతులు చాలా ప్రమాదకరమైన స్థితిలో ఉన్నారు. వారు వారి సొంత డబ్బుతో బాగుచేసుకోవాలి తప్ప, Reclamation కోసం బ్యాంకుల నుండి సహాయం అందలేదు. ఈ ఖరీఫ్ ముందైనా సరే, ఆ భూమి కోతకు గురైన రైతులు, రిక్లమేషన్ అవసరమైన వారు, వారికి ప్రత్యేకంగా సహాయం అందించి ఖరీఫ్ లోగా భూమిని సిద్ధం చేస్తారా ? లేదా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న . దీని విషయంలో స్పష్టంగా సమాధానం చెప్పాలన్నదే నా ఉద్దేశ్యం. గౌరవనీయులు జయప్రకాష్‌నారాయణ్ గారు ఏదైతే చెప్పారో....

(అంతరాయం)

నరేంద్రకుమార్ గారు ఏమిటీ ఈ పని, ఒక రోజైనా సమాధానాన్ని సరిగా వినే పద్ధతి నేర్చుకోండి.

(అంతరాయం)

**MR. SPEAKER: Let him finish answering the four Members.**

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, జయప్రకాష్‌నారాయణ్ గారు చెప్పదలచుకొన్నదే నేను చెపుతున్నాను. వరదల సమయంలో కర్నూలు శ్రీశైలం రెండింటినీ మీరు అబ్జర్వ్ చేస్తే, మేము ఎక్కడ గాలి పీల్చుకొన్నామంటే, ఆనాడు అర్ధరాత్రి రెండు గంటలకు జరిగిన సమావేశంలో మా అబ్జర్వేషన్ ఏమిటంటే, శ్రీశైలం దగ్గర లెవల్స్ పెరుగుతూ, కర్నూల్‌లో లెవల్స్ తగ్గిపోయాయి. అప్పుడు మేము సేఫ్‌గా ఫీలయ్యాము. ఎంత నీరు వచ్చినా డ్యామ్ చెడిపోకుండా నిలబెట్టి, ఫ్లడ్ బ్యాంకులు అక్కడా పాడైపోకుండా, జననష్టం జరుగకుండా చూసుకొంటే సరిపోతుందని, కర్నూల్‌కి ఇంకా ప్రమాదం ఏమీ లేదని సేఫ్‌గా మేము ఫీలయ్యాము. మేము మేనేజ్ చేయడంలో తప్పు చేశారని అన్నారు. ఎక్కడ తప్పు చేశాం? శ్రీశైలం కొట్టుకు పోయిందా? నాగార్జున సాగర్ కొట్టుకుపోయిందా? క్రింద ఫ్లడ్ బ్యాంకులు కొట్టుకుపోయాయా? మేము వైఫల్యం చెందామని ఎక్కడ అనుకొంటున్నారు. మేము తీసుకొన్న చర్యలకు మీరు తప్పకుండా హర్షం వ్యక్తం చేయాల్సిన సందర్భం ఇది. రైతులు బాధపడ్డారని సభ్యులు చెప్పారు. పది పదిహేను వేల సంవత్సరాల నుండి ఎక్స్‌పెక్ట్ చేయని వరద వస్తే రైతులు బాధపడకపోతే సంతోషిస్తారా? కిషన్‌రెడ్డి గారు పట్టణంలో తప్ప గ్రామంలో ఎప్పుడూ బ్రతకలేదు. వరదలు వస్తే బాధపడక సంతోషిస్తారా? అది కూడా మీరు మా దగ్గర చెప్పడమేనా? విపత్తులు వచ్చినప్పుడు ప్రభుత్వం సహాయం చేసినా సంతోషపడరు. విపత్తు సంభవించినప్పుడు అంతా తుడిచిపెట్టుకు పోతుంది. ఇది సంతోషపడే సందర్భం కాదు. ఇక్కడ రెండు అంశాలు ఉన్నాయి. వచ్చినటువంటి వరదను సిస్టమెటిక్‌గా మేనేజ్ చేశాము. 450 టి.ఎమ్.సి.ల నీటిని ప్రభుత్వం విజయవంతంగా బంగాళాఖాతంలోకి పంపగలిగాము. ఇది అంగీకరించక తప్పదు. రైతులకు, వరద బాధితులకు సహాయం చేయడమనే విషయంపై చాలా చేయాల్సి ఉంది. కాదని నేను అనడం లేదు. అక్బరుద్దీన్ గారు కొన్ని విషయాలు అడిగారు. డీటేల్స్ చదివి వినిపించమంటే చదువుతాను. మేము ఎన్యుమరేట్ చేసినప్పుడు, సపరేట్‌గా ముస్లిమ్స్ ఎంత మంది ఉన్నారని ఎన్యుమరేట్ చేయలేదు. ముస్లిమ్స్ ఎంత మంది ఎఫెక్ట్ అయ్యారు, ఎంతమంది సహాయం పొందారు? ఎక్కడైనా మా దృష్టికి వచ్చినవి ఇంకా జరగనివి ఉంటే, ఆ ఇప్పించే ఏర్పాటు చేయడం జరుగుతుందని వారికి మనవి చేస్తున్నాను.

ఇళ్లకు సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ టోటల్ నెంబర్ ఫార్మర్స్ ఎఫెక్ట్ అయింది 2లక్షల95వేలు కాగా, టోటల్ ఏరియా ఒక లక్షా85వేల 310 ఎకరాలు ఉంది. కర్నూల్‌కి ఇన్‌పుట్ సబ్సిడీ 35.76 కోట్లు. కృష్ణాకి రూ.3కోట్ల57 లక్షలు, రంగారెడ్డి జిల్లాకి రూ. 4.85 కోట్లు, విజయనగరానికి రూ.1.31 కోట్లు, మహబూబ్‌నగర్‌కి రూ.14.73కోట్లు గుంటూరు జిల్లాకి రూ. 5.84 కోట్లు, నల్గొండ జిల్లాకి రూ.88 లక్షలు, కడప రూ.3.59 కోట్లు కరీంనగర్ జిల్లాకి రూ.22 లక్షలు, శ్రీకాకుళం జిల్లాకి 15లక్షలు, నిజామాబాద్‌కి రూ.5 లక్షలు, అనంతపూర్‌కి రూ.5 లక్షలు, ప్రకాశం జిల్లాకి రూ.5 లక్షలు విడుదల చేయడం జరిగింది. ట్రెజరీల్లో ఇబ్బందులు పెడుతున్నట్లు సోదరీమణి శోభానాగిరెడ్డి గారు చెప్పారు. వెంటనే తెలుసుకొని రిలీజ్ చేసే కార్యక్రమం చేస్తాం. ఈ కెలామెటీ రిలీఫ్ ఫండ్ అన్నది ఒక్క రాష్ట్రానికి సంబంధించింది కాదు. మొత్తం దేశాలనికి సంబంధించి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం చేస్తాము. ప్రభుత్వం ఇచ్చింది ఒక రకమైన ఎక్స్‌గ్రేషియా, ఇన్‌పుట్ సబ్సిడీ, మళ్లీ వారు జీవనాన్ని పునః ప్రారంభించుకోవడానికి సహకారమే తప్ప నష్ట పరిహారం ఎప్పుడూ క్యాలుక్లేట్ చేయని సందర్భాలు ఉంటాయి. నష్ట పరిహారం విషయంలో ఒక మాట అన్నారు. ఆంధ్ర దేశంలో కాదు, భారత దేశంలోకాదు, ప్రపంచంలో ఎక్కడా నష్టపరిహారం విపత్తుల్లో జరిగిన నష్టాన్ని ఇచ్చిన సందర్భం ఏ ప్రభుత్వంలోనూ లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందరూ తెలుసుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

ఇసుకమేటల విషయం ప్రస్తావించారు. పెద్దఎత్తున ఇసుక మేటలు వేయడం జరిగింది. నేను కూడా అంగీకరిస్తున్నాను. జి.ఆర్.ఎస్. నార్మ్స్ ప్రకారం ఎక్స్‌టెంట్ రిపోర్టు అయిందో దానికి డబ్బు రిలీజ్ చేయిస్తాం. ఇంకా సరిపోదని మిత్రులు అంటున్నారు. చాలా మంది రైతులకు ఎన్.ఆర్.ఇ.జి.లో ఇవ్వడానికి అవకాశాలను పరిశీలించమని చెప్పాము. ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎన్.ఆర్.ఇ.జి.లో కొంత ఎక్స్‌టెంట్‌ని టేకప్ చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. ఇటువంటి విపత్తులో దెబ్బతిన్న వారు తట్టుకోడానికి కొంత సమయం పడుతుంది. రైతులకు వరల్డ్‌బ్యాంకు నుండి లైవ్‌లీహుడ్ కోసం ముఖ్యంగా ఇసుక మేటలు వేసిన రైతుల పొలాలకు ప్రత్యేకంగా జూరిధులు తయారు చేస్తున్నాం. అందులో కూడా కొంత మొత్తం ఇచ్చి వారిని ఆదుకోడానికి ప్రయత్నం చేస్తాము. వరదలు సంభవించిన ఆ ఐదు రోజుల కు సంబంధించిన మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లోస్‌కి సంబంధించిన వైట్‌పేపర్‌ని సబ్మిట్ చేయమని అన్నారు. ప్రభుత్వం తప్పకుండా ఆ వైట్ పేపర్‌ని ప్రకటిస్తుందని తెలియజేస్తున్నాను. మాకు గర్వంగా ఉందని మనవి చేస్తున్నాను. 450 టి.ఎమ్.సి.ల నీటిని ఏ ప్రాజెక్టు దెబ్బతినకుండా, ఏ వరద గేట్లు దెబ్బ తినకుండా, ప్రాణ నష్టం లేకుండా ఈజీగా సముద్రంలోకి తీసుకు వెళ్లిన ఎఫిషియంట్ మేనేజ్‌మెంట్ చేసినటువంటి ప్రభుత్వంగా ఈ రాష్ట్ర రికార్డులో చిరకాలంగా మేము ఉంటామని నేను మనవి చేస్తున్నాను. ఒకే రోజు రాత్రి 450 మి.మీ.ల వర్షం చొప్పున, ఐదు రోజులు కేవలం 80 వేల స్క్వేర్ కిలోమీటర్లు కురిస్తే నష్టం జరుగకుండా ఉంటుందని ఎవరు అనుకొంటరు? ఒక పరిమితమైన ప్రాంతంలో దేశంలోనే ఎక్కడా ఇటువంటి వర్షపాతం నమోదు కాలేదు. ఒక నదిలో 25లక్షల క్యూసెక్కుల నీరు వచ్చిన సందర్భం ఇది. అంతెందుకు మనం డిజైన్ చేసిన శ్రీశైలం13 లక్షల కంటే డిజైన్ చేయలేదు. ఆలోచించండి.. ఒక ప్రాజెక్టుని ఇంజనీర్స్ డిజైన్ చేసినప్పుడు, ఇటువంటి పరిస్థితుల్ని వారు ఊహించ లేదు. నాగార్జున సాగర్ డిజైన్ చేసినప్పుడు 14 లక్షల కంటే మనం ఊహించలేదు. మేము ఈ విషయంలోనే భయపడ్డాము. డ్యామ్స్ పాడు కాకుండా కాపాడగలమా లేదా అని ప్రతి నిమిషం మానీటర్ చేసి, సక్సెస్‌ఫుల్‌గా నీటిని తీసుకువెళ్లి సముద్రంలో కలిపాము. నష్టం జరిగింది. దీన్ని సరిదిద్దడానికి అవసరమైన సహకారం కొంత సమయం పడుతుంది. తప్పకుండా సభ్యులు ఇచ్చిన సూచనలను పరిగణలోకి

తీసుకొంటాము. శోభానాగిరెడ్డి గారు మాట్లాడుతూ, హౌసింగ్‌ని స్వచ్ఛంద సంస్థలను పిలిచిందని చెప్పారు. మేము పిలవడం కాదు. వారే వచ్చి కన్‌స్ట్రక్ట్ చేస్తామని అన్నారు. ప్రభుత్వం ప్రకటించినటువంటి యూనిట్ కాస్ట్‌కి అదనంగా మరికొంత మొత్తం పెట్టి మేము కడతామని, మాకు అప్పగించండని కొన్ని రెప్యూటెడ్ సంస్థలు వచ్చి అడగినప్పుడు, తప్పని సరిగా ఇవ్వాలని సమావేశంలో నేనే పట్టుపట్టాను. ఈ రోజు వారికి అప్పజెప్పాము. కొన్ని పనులు జరుగుతున్నాయి. మిగిలిపోయిన వాటిని ప్రభుత్వం చేపడుతుంది. అందుకని ఒక్క ఇల్లు కూడా వదిలిపెట్టే సమస్యే లేదు. ల్యాండ్ అక్విజేషన్‌లో పూర్తిగా డబ్బు సమకూర్చుతాం. ఇంకా చాలా విషయాల్లో డబ్బు రిలీజ్ చేయడంలో కొంత ఇబ్బంది ఉన్నా , దీనికి టాప్ ప్రియారిటీలో ఇచ్చి చేస్తున్నాము. ఫ్లడ్ విక్టిమ్స్ టంపరరీ షెడ్స్‌లో ఉన్నారని చెప్పారు. మన రాష్ట్రంలో ఇంతకు ముందెన్నడైనా ఫ్లడ్స్ వచ్చినప్పుడు టెంపరరీ షెడ్స్ ప్రోగ్రామ్ ఉందా? లేదు. టెంపరరీ షెడ్స్ ఇప్పుడు ఇచ్చాము. టెంపరరీషెడ్‌లో కొంత కాలం ఉండాల్సి వస్తుంది కనుక, పర్మనెంట్ ఇల్లు కట్టడానికి కొంత సమయం పడుతుంది కనుక టెంపరరిషెడ్ ఇవ్వడం జరిగింది. ఇటువంటి ఆలోచనలు చేసి ప్రతిదీ సిస్టమ్యాటిక్‌గా చేశాము. సభ్యులెవరికైనా స్టాటిస్టిక్స్ కావాల్సి వస్తే చాలా డీటేల్డ్‌గా వారికి పంపిస్తాము. నాకు సమయాన్ని ఇస్తే నా దగ్గర ఉన్న సమాచారాన్నంతా చదివి వినిపిస్తాను. నాకు ఎటువంటి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

ఉ.10.40

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): اسپیکر صاحب! میں نے ریوینیومنسٹر صاحب سے سیلاب کی تباہ کاریوں سے متعلق چند سوالات کئے تھے، لیکن ان میں سے کسی ایک سوال کا بھی جواب نہیں دیا گیا۔ سیلاب سے تباہ شدہ مسلمانوں کے مکانات اور دوکانات کا نقصان، ریاستی حکومت اور مرکزی حکومت کی جانب سے دی گئی امداد وغیرہ سے متعلق میں نے سوالات کئے تھے، لیکن ان میں سے کسی سوال کا بھی منسٹر صاحب کی جانب سے جواب نہیں ملا۔

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I had asked specific questions and not a single question was answered. We do not want to hear any political speech here. We want to know what relief work has been taken up. That is more important. People are suffering. What was the estimated amount lost in these floods prepared by the State Government? What was the assistance of the Central Government? How much amount has been released? How many houses have been constructed? How many families were affected?

MINISTER FOR REVENUE (SRI DHARMANA PRASADA RAO):- Sir,

Funds sanctioned under floods Rs.606.88 cr. Funds sanctioned under drought Rs.572. 91 cr. Total Rs. Cr.11779.79 lakhs released by the Central Government. Amount sanctioned under NREGS Rs.Cr. 207.33 lakhs Utilisation of 70% of available funds and the balance amount of PRFRs.Cr.286.65 Lakhs Total Rs.493 cr. Funds released by Govt. of India Rs.685 cr. The State Government has submitted a Memorandum to Government of India seeking a total financial assistance of Rs.11707.85 lakhs. Rs. 888.09 for immediate rescue relief measures; Rs. 2277.92 lakhs for temporary and Rs. 8541.84 cr.for permanent restoration.

ఈ రెండు ఖాతాల కింద అడగడం జరిగింది. అయితే, ఎప్పుడైనా సరే ప్రభుత్వం ప్రాజెక్టు చేసిన టోటల్ లాస్ మనం కేంద్రాన్ని రిక్వెస్ట్ చేస్తాము. మీరు ఒకసారి చూడండి. మన ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి చూడండి, జరిగినటువంటి నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేయదు. వారు ప్రకటించినటువంటి మొత్తంలో కొంత మొత్తాన్ని నార్మ్స్ కింద సూట్ అయినట్లు ప్రకటిస్తారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది సరైన మొత్తమే యిచ్చిందని ప్రభుత్వం భావిస్తున్నది. ఒక వేళ కేంద్ర ప్రభుత్వం యిచ్చినా యివ్వక పోయినా, ప్రభుత్వం ప్రకటించిన ప్రతి నయా పైసా కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం చేసి తీరుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇంతవరకూ దీనిని మేము రాజకీయంగా ఆలోచించలేదు. మానవతా దృక్పథంతోనే మాట్లాడాము. కాని మంత్రి గారు సమాధానం చెప్పిన తర్వాత మాత్రం, వారు ఎంత నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారో తెలుస్తున్నది. ఈ హౌస్‌లో ప్రజలు వచ్చి అడగలేరు కాబట్టి, మన ఇష్ట ప్రకారం మనం మాట్లాడితే జరిగిపోతుందన్న వుద్దేశ్యంతో వారు మాట్లాడుతున్నారు. సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ అయ్యే మేం మాట్లాడుతున్నామండీ. మా ఆవేదన, ప్రజల ఆవేదన మీరు అర్థం చేసుకోవాలి. వాళ్ల బాధను మీరు అర్థంచేసుకోవాలి. నరకాన్ని చూపించింది ఈ ప్రభుత్వం ప్రజలకి. ఈ వరదలలో ప్రజలు నరకాన్ని చూశారు. నేను చూశాను. అక్కడ పరిస్థితులు చూస్తే కళ్ల నీళ్లు వస్తాయండీ. మేం బాధతో చెబుతున్నాము. వీళ్లు ఆనందపడుతున్నారు.

( అధికార పక్ష సభ్యులంతా తమ సీట్లలో నిలబడి సభకు అంతరాయం కలిగించారు )

మంత్రి గారు ఆ ప్రాంతాలకు పోడండీ? ఆయన ఆ వరద ప్రాంతాలకు పోయారాండీ? ఈ మంత్రి ఆ ప్రాంతాలకు పోడు, యిక్కడ కూర్చుని సమాధానం చెబుతాడు. ఏమండీ? ప్రజలు ఎంత నరకంచూశారండీ? ఇది వాస్తవం . ఆవేశం కాదండీ, అక్కడ ప్రజలను చూస్తే బాధ వేయడం కాదు ఏడుపు వస్తుంది. నేను అక్కడ వారి బాధను చూశాను. నేను చూశాను కాబట్టి చెబుతున్నాను. వాళ్లకు మాట్లాడటానికి అధికారం లేదు, హక్కు లేదు. నేను వెళ్లి చూశానండీ. నేను అనుకున్నాను కనీసం మంత్రి గారు , కనీసం ఈ హౌస్‌లో విచారాన్ని వ్యక్తం చేస్తారనుకుంటే, ఆనందంగా వున్నారని మాట్లాడుతున్నారండీ. ఏంమాట్లాడారండీ? నేను కర్నూలుకు వెళ్లానండీ. మైనారిటీస్ ఇళ్లండీ. ఎక్కడుచూసినా యిళ్లు, అవి 6 అడుగులు, 8 అడుగుల నీళ్లలో వున్నాయి. పశువులు అన్నీ చనిపోయాయండీ. ఎక్కడ చూసినా కూడా ప్రతి ఇంటి ముందు కళేబరాలు , ఇంట్లో నీళ్లు. 5 – 6 రోజులు ఈ ప్రభుత్వం వారికి ఫుడ్ ప్యాకెట్సు యివ్వలేదండీ . వాలంటరీ ఆర్గనైజేషన్స్ యిచ్చాయండీ. వీళ్లు కాదండీ యిచ్చింది. కనీసం తిండి కూడా పెట్టలేని ఈ ప్రభుత్వానికి మాట్లాడే అర్హతే లేదు.

నేను అడుగుతున్నాను. నేను 6 రోజులు, 7 రోజులు అక్కడ తిరిగాను. బాధ్యత గల మంత్రులు ఒక్క రోజు అక్కడకు పోయారండీ? అక్కడ తిరిగి చూశారండీ? ఈ యన వెళ్లాలి. ఇరిగేషన్ మంత్రి పోవాలండీ, వాళ్లు వెళ్లారండీ వెళ్లలేదు. ఎవరు పోయారండీ? ఎందుకు పోలేదని నేను అడుగుతున్నాను. మీకు అంతా తమాషాగా వుంది.

(అధికార పక్ష సభ్యులు తమ తమ సీట్లలో నిలబడి సభకు అంతరాయం కలిగించారు.)

ఏమిటండీ యిది? ప్రజలంటే తమాషానా అండీ?

(అంతరాయం )

MR. SPEAKER: Please sit down. Minister will answer. Please relax.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నా ఆవేదన , నా బాధ మీరు అర్థం చేసుకోవాలి.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రజలకున్న యిబ్బందులు రిఫ్లెక్ట్ చేయండి.

The Minister will reply, please sit down.

( T.D.P Members and Congress Members stood in their seats)

(Interruptions)

(At this stage Hon'ble Speaker stood from his seat)

When the Speaker stands, all of you are supposed to sit down. Please resume your seats.

Chandra Babu Naidu Garu, tell the subject, without getting excited . The Minister will answer.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ప్రజల తరఫున మనం రిప్రెజంట్ చేసే విధంగా మాట్లాడితే ప్రజలు అప్రిషియేట్ చేస్తారు తప్ప, ఈ రోజు మీ మాటలు విన్న తర్వాత, అవి పుండు మీద కారం జల్లే విధంగా వున్నాయి తప్ప యింకోటి కాదు అధ్యక్షా.

(అంతరాయం )

MR. SPEAKER:- If you want to do justice, you should not do like this. Please take your seats. If you want to do justice to the flood victims, this is not the way to do. Let the Government respond. That is the way, we can do justice to the flood victims.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను ఆరోజు సంఘటన జరిగిన తర్వాత, రాజకీయం చేయడానికి కాకుండా , ఒక పెద్ద సంఘటన జరిగింది, విపత్తు జరిగింది, ఇది నేషనల్ కెలామిటీ..........

(అంతరాయం)

ఇంతవరకూ మీరు నా రికార్డులు చూడండి అధ్యక్షా. ప్రభుత్వం మీద పరుషంగా మాట్లాడినది లేనేలేదు. ఇప్పుడు తప్పు. ఎందుకంటే , ఆ మంత్రి గారు చెప్పిన సమాధానం విన్న తర్వాత, నరనరాలలో ఎంత బాధ కలుగుతుంది అంటే, వారు బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నారు కాబట్టి మాకు బాధవేస్తున్నది తప్ప యింకోటి కాదు.

అధ్యక్షా, సంఘటన జరిగిన తర్వాత ,అన్ని రాజకీయ పార్టీలూ, మేమందరం కూడా పెద్ద సంఘటన జరిగింది, రాజకీయాలకు అతీతంగా అందరం పని చేయాలి, సహకరించాలన్న ఉద్దేశ్యంతో అందరం సహకరించాము. నేనైతే 4 కోట్ల మందికి నా పేరుతో ఒక ఎస్ఎమ్ఎస్ యిచ్చాను. ఇంత పెద్ద విపత్తు కలిగింది , మీకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేయండి, ఆదుకోమని పంపించడం జరిగింది. వీళ్లు ఈ విధంగా మాట్లాడుతున్నారు. మేం ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 12 కోట్ల రూపాయలను మొబిలైజ్ చేసి , దానిలో ఒక్క పైసా కూడా మిస్ అప్రాప్రియేషన్ లేకుండా ఖర్చుపెట్టాము. ఏ ఎన్‌జివో కంటే ఎక్కువగా ఖర్చు పెట్టింది ఈ ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్టే అధ్యక్షా.

ఎవరైతే ఎన్‌జీవోలు వరదలలో బాగా పని చేశారో వారందరినీ కూడా పిలిపించి మేం గవర్నరు గారిని పెట్టి పెద్ద ఎత్తున సన్మానం కూడా చేయించాం అధ్యక్షా.

ఉ.10.50

ఎందుకంటే ప్రభుత్వం ఫెయిల్ అయినా దాతలు ముందుకు వచ్చారు, ఆదుకున్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి దాతలు ముందుకురావాలని చేశాము. ఇష్యూ అది కాదు. ఎవరి బాధ్యత ప్రకారం వారు చేశారు. ఈరోజు వరదలు వచ్చాయి.

MR. SPEAKER: Please conclude.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నాకు ఇంకొక 5 నిమిషాల టైమ్ ఇవ్వాలి. నా బాధ అర్థంచేసుకోవాలి. ఎందుకంటే ఈ హౌస్‌లో అందరికంటే ఎక్కువగా నేను తిరిగాను. వారి కష్టాలు చూశాను, అది నేను చెప్పవలసిన అవసరం ఉన్నది.

శ్రీ బొత్స సత్యనారాయణ(పంచాయితీరాజ్‌శాఖ మంత్రి): అధ్యక్షా,........................

(అంతరాయం)

శ్రీ దానం నాగేందర్(ఆరోగ్యశాఖమంత్రి): అధ్యక్షా, .......................

.(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(భారీ నీటిపారుదల శాఖమంత్రి): అధ్యక్షా, ........................

(అంతరాయం)

MR. SPEAKER: I will give it to you. Let the Leader of the Opposition finishes his speech. After he finishes, you will get the opportunity. Please resume your seats. After he finishes, Ministers will get the opportunity to talk.

శ్రీ శిల్పా మోహనరెడ్డి(గృహనిర్మాణశాఖమంత్రి): అధ్యక్షా, .........................

(అంతరాయం)

MR. SPEAKER: What is this? We cannot go on like this. Mohana Reddy garu, resume your seat. We do not expect this from the Ministers. You have to cooperate with the Chair. After he finishes, I will give you an opportunity. Let us run the House for the benefit of the flood victims.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇది జరిగిన తరువాత నేను మొట్టమొదటిసారిగా అలంపూర్ వెళ్లాను. అక్కడ జరిగిన సంఘటనలగురించి ముఖ్యమంత్రిగారికి కూడా ఫోన్‌చేసి రిక్వెస్ట్ చేశాను. అక్కడ ఎన్.జి.ఓ.లు ఏదైనా సహాయం చేద్దామని వస్తే కనీసం దానిని రెగ్యులేట్‌చేసే మెకానిజం కూడా అక్కడ లేకపోతే మీరు ఆ పని చేయాలని ముఖ్యమంత్రిగారికి ఫోన్‌చేసి నేను అడిగాను. ఇవన్నీ వాస్తవాలు. మంత్రిగారు అంటున్నారు, ఏమీ జరగలేదు, వీరే ఏదో కాపాడారని అంటున్నారు. ఎగువ ప్రాంతంలో వర్షాలు వచ్చాయి. మేము కలెక్టరేట్‌వద్దకు వెళ్లినప్పుడు చాలామంది వచ్చి నాకు కర్నూలులో చెప్పారు. వర్షాలు వచ్చిన తరువాత సి.డబ్ల్యు.సి. ఇంజనీర్ కలెక్టర్‌వద్దకు వెళ్లి పైన వర్షాలుపడ్డాయి, వరద నీరు వస్తోంది, చాలా ప్రమాదం ఉంది, వంద సంవత్సరాల్లో ఎప్పుడూ రాని వరద వస్తోంది, గేట్లు తీయండి, వరద నివారణ చర్యలు చేపట్టండంటే కలెక్టర్ ఇంటర్వ్యూ కూడా ఇవ్వలేదు. ఇంటర్వ్యూ కూడా ఇవ్వలేదని ఆయనే చెప్పే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం.

MR. SPEAKER: Please conclude.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, సుంకేశుల, తుంగభద్ర, ఆల్‌మట్టి, కృష్ణా రివర్, నగరి-గాలేరులు అన్నీ వచ్చాయి. సుంకేశులకు 30 గేట్లు ఉంటే వీరు 6 గేట్లు మెయింటైన్ కూడా చేయలేదు. 6 గేట్లు సరిగా ఎత్తనందున రాజోలుగ్రామం, 3000 మంది ఉన్న ఈ గ్రామంలో మొత్తం వీవర్స్. ఆ గ్రామంలో నీళ్ల న్నీ నిండిపోయిన తరువాత ఆ నీరు ఎటూపోలేక వాలుగా ఉన్న ఒక ప్రక్కకు వచ్చాయి. నేను ఇంటింటికీ వెళ్లి చూశాను. మీరెవ్వరూ ఈ హౌస్‌లో చూడలేదు, అది వాస్తవం. నేను వెళ్లి చూశాను. ఇళ్లు చాలావరకు వంద సంవత్సరాల పాత ఇళ్లు. ఊరూరు కొట్టుకుపోయే పరిస్థితి వచ్చింది. ఈ నీరు రావటంవలన కర్నూలు-అనంతపురం రోడ్డు, హైదరాబాద్-బెంగుళూర్ రోడ్డు ఒక ప్రక్క కొట్టుకుపోయిన పరిస్థితి వచ్చింది. ఒక ప్రక్క హంద్రీ-నీవా వచ్చింది. మీరు సకాలంలో శ్రీశైలంలో కనుక నీరు వదిలిపెట్టి ఉంటే, నీరు డిప్లీట్ చేసి ఉంటే ఇంత ప్రమాదం వచ్చేది కాదు. వీరు చేసిన పనేమిటి? ఒక ప్రక్క నీళ్లు ఉన్నాయి, పైనుండి

వరద వచ్చింది. సుంకేశులను మేనేజ్ చేయలేకపోయారు. అదేవిధంగా హంద్రీ-నీవానుండి నీళ్లు వచ్చాయి. అన్ని నీళ్లు వస్తాయని చరిత్రలో ఎప్పుడూ ఎక్స్‌పెక్ట్ చేయలేదు. దీనివల్ల కర్నూలు టౌన్ మొత్తం సబ్‌మెర్జ్ అయిపోయి కొండపైకి పోయే పరిస్థితి వచ్చింది.

MR. SPEAKER: Please conclude.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: నేను ఒక విషయం ఈ గవర్నమెంట్‌ను అడుగుతున్నాను. జరిగిన సంఘటనను చూస్తే 100 సంవత్సరాల్లో ఎప్పుడూ రానటువంటి వరద వచ్చింది. వరద వచ్చిన తరువాత మీరు స్పందించిన తీరు చూడాలి. రెస్క్యూ, ముందు జాగ్రత, తరువాత రెహబిలిటేషన్. వీటిల్లో మీరు పూర్తిగా ఫెయిలయ్యారు. మీరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ఇది యదార్ధం. అడుగడుగునా ఫెయిల్ అయ్యారు. ఓవైసీగారు చెప్పారు, అయిదు రోజులు...............

శ్రీ బొత్స సత్యనారాయణ: అధ్యక్షా, ...........................

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అక్కడకే రావయ్యా, పోదాం. నీకు ధైర్యం ఉంటే రండి, అక్కడే మీ కథ తేలుస్తాము. ఏమి మాట్లాడుతున్నారు మీరు?

(కాంగ్రెస్ మరియు తెలుగుదేశంపార్టీ సభ్యులనుండి అంతరాయం)

పంచాయితీరాజ్ మినిస్టర్‌గా ఉండి ★★ * ఏమి మాట్లాడతారో నాకు అర్ధంకావటంలేదు.

MR. SPEAKER: It is not correct, it is not going on records.

(INTERRUPTIONS)

Please conclude.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఈ పంచాయితీరాజ్ మినిస్టర్ అలంపూర్ గ్రామ పంచాయితీ..................

(అంతరాయం)

MR. SPEAKER: Please take your seat.

* Expunged as ordered by the Chair

(AT THIS JUNCTURE, HON'BLE SPEAKER STOOD ON HIS LEGS.)

I request all of you to take your seats.

(HON'BLE MEMBERS RESUMED THEIR RESPECTIVE SEATS.)

Chandrababu Naidu garu, please conclude. Minister will reply, please conclude.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఎప్పుడైనా ఒక మంత్రి బాధ్యత తీసుకుని ఇలాంటి విపత్తులనుండి కాపాడటానికి ప్రయత్నంచేసి మరల ఇక్కడకు వచ్చి మాట్లాడటానికి ప్రయత్నంచేస్తే మేము కూడా కొంతవరకైనా సంయమనం పాటిస్తాము. ఈ మంత్రి మాట్లాడుతున్నారు. అలంపూర్ ప్రజలు పది రోజులపాటు నీళ్లలో ఉంటే పంచాయితీరాజ్‌మంత్రిగా ఒక పంచాయితీని, దేవుడు ఉండే one of the best పుణ్యక్షేత్రంలో కనీసం నీరు కూడా తీయలేని మంత్రి ఇక్కడకు వచ్చి మాట్లాడితే ఏమి చెప్పాలి? అధ్యక్షా, బాధగా ఉంది.

శ్రీ బొత్స సత్యనారాయణ: (మైక్ లేకుండా) నేను అలంపూర్ వెళ్లాను.

MR. SPEAKER: I will give the mike to you. Please resume your seat.

(INTERRUPTIONS)

శ్రీ నారా చంద్రబాబునాయుడు: నువ్వు ఎప్పుడు వెళ్లావు? ఎప్పుడు వెళ్లాడో చెప్పమనండి.

MR. SPEAKER: Please conclude.

శ్రీ బొత్స సత్యనారాయణ: అధ్యక్షా, ...................

(అంతరాయం)

MR. SPEAKER: Minister for Panchayat Raj, after he finishes, I will give you an opportunity.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: నాకు ఏ మంత్రిపైన కోపం లేదండీ. కాని జరిగిన సంఘటన చూసిన తరువాత ఇప్పటికి కూడా నా కళ్లల్లో అవి కనపడుతున్నాయి. వారి బాధ చూశాను. నేను కర్నూలుకు మూడవ రోజు వెళ్లాను. ఏడవటం కాదు, పెద్దపెద్ద కుటుంబాలు, విధి ఏవిధంగా ఉంటుందనే దానికి కర్నూలు, అలంపూర్‌లు ఒక ఎగ్జాంపుల్. అన్ని లక్షల కుటుంబాలకు తిండిలేదు, మంచినీరు లేవు. ఎక్కడ పడుకోవాలో తెలియదు. కరెంట్ లేదు. సర్వస్వాన్ని కోల్పోయారు.

(అంతరాయం)

అధ్యక్షా, వీరికి ఎగతాళిగా ఉంది. I am very clear. వారు ఎంత గొడవచేసినా నేను ఈ విషయంలో చెప్పాల్సిన విషయాలు చెప్పాలి. ప్రజలలో........

MR. SPEAKER: You have taken enough time, please conclude. You asked for five minutes, it is already ten minutes.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వీరు వెళ్లి చూడలేదు. కనీసం వారికి అర్థమైనా కావాలి కదా?

మిస్టర్ స్పీకర్: మీరు అడిగిన దానికి వారు ఆన్సర్ ఇవ్వాలి కదా? కన్‌క్లూడ్‌చేస్తే వారు ఆన్సర్ ఇస్తారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: నేను వెళ్లినప్పుడు గ్రామాల్లో ఎంత కోపంగా ఉన్నారంటే కర్నూలు టౌన్‌కు నేను వెళితే నన్ను వీధులు వీధులు నడిపించారు. ఒక మైనారిటీ సోదరుడు మిద్దెపైన ఉంటే నేను అంతవరకు నడిచి కారెక్కాను. ఆయన ఒక మాట అన్నాడు. కారులోపోతే తెలియదండీ, దిగండని అన్నారు. నన్ను దింపి వారి ఇళ్లకు తీసుకుపోయారు. ఒక కిలోమీటరు లోపలికి వెళ్లి వచ్చాను. ఎక్కడకు వెళ్లినా నీరే. ఇళ్లల్లో ఎవరికీ తిండిలేదు. బురద, కరెంట్ లేదు. పక్కన వాసన. వారు చూపించారు. మూడవరోజు, నాలుగవ రోజు సాక్షాత్తు కళేబరాలు చూపించే పరిస్థితి వచ్చింది. మీరు 10 రోజులకు కూడా నార్మల్‌సీ తేలేదు. ఇది చాలా దారుణం. నెల రోజులు అయినది, నార్మల్‌సీ రాలేదు. ఏదో టెంపరరీగా ఇచ్చామని అంటున్నారు. కొన్ని గ్రామాల్లో సర్వస్వాన్ని పోగొట్టుకుని వారి చీరలతోనో లేక ధోవతులతోనో టెంట్లు వేసుకుని రోడ్లమీద పండుకున్నారంటే వారు పడ్డ బాధలు వర్ణనాతీతం. కొంతమంది బంధువుల ఇళ్లకు వెళ్లారు. బంధువులు లేనివారు, ఊర్లో ఉన్న వ్యక్తులు రోడ్లమీదకు వచ్చి ఒక చిన్న చీరతోనో, ధోవతితోనో టెంట్లువేసుకునే పరిస్థితికి వచ్చారు.

ఉ.11.00

అధ్యక్షా, ఇక రేపల్లె, ఓలేరు కరకట్టలు.... మంత్రులు కాపాడామంటున్నారు....... శ్రీశైలం...... వీళ్లు కాపాడలేదు. మల్లికార్జున స్వామి కాపాడుకున్నాడు. కరకట్టలు కాపాడింది దుర్గమ్మ తల్లే కాపాడుకుంది తప్ప వీళ్లేమీ కాపాడింది లేదు.

MR. SPEAKER: Please conclude. Chandra Babu Naidu garu, we are in Question-Hour. Please conclude.

శ్రీ నారా చంద్ర బాబు నాయుడుః ఒకటే అధ్యక్షా, బాధ్యత కలిగిన మంత్రి ఎవరైతే ధర్మాన ప్రసాద రావు ఉన్నారో ఆయన రిలీఫ్ మంత్రి కూడా. అక్కడికి రాలేదు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి కర్నూలుకు రాలేదు. పంచాయితీ రాజ్ మినిస్టర్ కూడా అక్కడికి పోయే పరిస్థితి లేదు.

MR. SPEAKER: You are repeating the whole thing. Please conclude.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః ఈ రోజు నేను కేంద్రాన్ని ఒకటే అడుగుతున్నాను. మనం ఫెయిల్ అయ్యాం సరే. అది ఒక ఇష్యూ. కనీసం రెహాబిలిటేషన్ అయినా పర్‌ఫెక్ట్‌గా చేయాల్సిన అవసరముంది. ప్రధాన మంత్రి వచ్చి వెయ్యి కోట్ల రూపాయలిస్తామని ఆ రోజు అనౌన్స్ చేశారు. ఇది నేషనల్ కెలామిటీ కంటే ఎక్కువగా ఉందని కూడా ఆయనే చెప్పారు. వారిచ్చింది రూ. 500 కోట్లయినా ఉన్నాయో లేదో నాకు తెలియదు కానీ రూ.500.00 కోట్లు ఇచ్చారన్నట్లుగా మేం పేపర్లల్లో చూశాం.

MR. SPEAKER: Please conclude.

శ్రీ నారా చంద్ర బాబు నాయుడుః నేను ఈ రోజు ముఖ్యమంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను. శాండ్ కాస్టిక్ జరిగింది. కర్నూలు కర్నూలే పూర్తిగా మునిగిపోయింది. ఇప్పుడే ఒవైసి గారు చెప్పినట్లు మైనారిటీస్‌వాళ్ల ఇళ్లే కాదు. మెజారిటీ వాళ్ల ఇళ్లు కూడా వరదల్లో పోయాయి. తోటలుకూడా పోయాయి. ప్రజలు సర్వస్వాన్నీ పోగొట్టుకున్న పరిస్థితి వచ్చింది. నేను ఒకటే అడుగుతున్నాను. మీరు ఉదారంగా ముందుకు రావాలి. కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలి. మంత్రి గారు చెప్పినట్లు కేంద్రం ఇచ్చినా ఇవ్వకపోయినా ఏదో చేస్తామని కాదు. ఎవరైతే బాధితులున్నారో, ఎవరైతే బాధలు పడ్డారో వారందరికీ పునరావాసం కల్పించాల్సిన అవసరము ప్రభుత్వానికి వుంది. వాళ్లందరికీ పునరావాసం కల్పించడం కోసం అన్నివిధాలుగా మనం ముందుకుపోవాలి. పంటలు పోయిన వాళ్లకు నష్ట పరిహారం చెల్లించాలి. ఇళ్లు కట్టించాలి. రోడ్లు వేయించాలి. ఇవన్నీ చేయించాలని మరొకసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు పంటల నష్టపరిహారానికి డబ్బు చెల్లించాల్సిన పరిస్థితుల్లో ట్రెజరీ ఆంక్షలు పెట్టారు. కంద, పసుపు, అరటి మొదలైన పంటలన్నింటికీ నష్ట పరిహారం కోసం ట్రెజరీ నుంచి డబ్బులివ్వకుండా కంట్రోల్ చేసే పరిస్థితి వచ్చింది. ఫైనల్‌గా నేను ఈ ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. వాళ్ల జీవితాల్లో నరకమంటే ఎలావుంటుందో తెలియదు కాని మొన్న వరదల్లో ప్రజలు నరకయాతన అనుభవించారు. ప్రభుత్వం పూర్తిగా ఫెయిలయ్యింది. నేను ఆ మాట చెప్పకూడదు కానీ అప్పటికి ముఖ్యమంత్రి గారు కొత్తగా వచ్చి రెండు నెలలయ్యింది. ఈ మంత్రులందరూ ఆ ముఖ్యమంత్రి ఫెయిలయితే తీసెయ్యొచ్చనే దురుద్దేశంతోనే ఆ విధంగా ప్రవర్తించారు. ఒక్కరు కూడా కోఆపరేట్ చేయలేదు. దాని ఫలితం పేదవాడు సఫరయ్యాడు తప్ప ఇంకొకటి కాదు.

(ఈ సందర్భంగా కొంతమంది మంత్రులు మాట్లాడడానికి ప్రయత్నించసాగారు)

శ్రీ ధర్మాన ప్రసాద రావుః సార్, మెయిన్ అపోజిషన్ లీడర్ రెయిజ్ చేసిన ఇష్యూస్‌ను విశ్లేషణ చేసినప్పుడు ప్రధానంగా వారు ఏం చెప్పదలచుకున్నారంటే..... ఇలాంటి సందర్భాలలో మంత్రి వర్గం కానీ, నాయకులు కానీ, ముఖ్యమంత్రి గారు కానీ సరిగా లీడర్‌షిప్ ఇవ్వలేదని చెప్పే ప్రయత్నం చేశారు. రెండు సార్లు అదే విషయాన్ని చెప్పారు. సార్, మీరు చూడండి. ఈ రాష్ట్ర చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు

చేసిన తరువాత చూస్తే ఒక ముఖ్యమంత్రి  రెండు రోజులు సెక్రటేరియట్‌లోనే  మొత్తం 24 గంటల పాటు ఉన్న సందర్భం  స్వాతంత్ర్యానంతరం  ఏ సందర్భంలోనూ లేదని మీకు మనవి చేస్తున్నాను. ఇదే ఫస్ట్ టైం.

రెండోది.... వారు(శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు )   మంత్రులు  రాలేదని చెప్పారు.  మీరు ఎలాగూ వారికి ఆపర్చ్యునిటీ ఇస్తారు.   వారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేశారు కాబట్టి వారికీ  విషయం తెలుసు.  విపత్తు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు కానీ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ చూస్తున్న మంత్రి కానీ   ఊళ్ల మీద తిరగరు. వారికి అనుభవం లేక అలా మాట్లాడుతున్నారు.  హెడ్‌క్వార్టర్స్‌లో  ఉండి మేనేజ్‌మెంట్ చూస్తారు.  మానిటర్ చేస్తారు.   వారు ప్రభుత్వానికి  మంచి సలహాలిస్తే   ఈ ప్రభుత్వం వాటిని అమలు చేస్తుంది తప్ప అలాంటి సలహాలు మాకు చెప్పనక్కర్లేదు.  ఈ ప్రభుత్వానికి పూర్తి అనుభవముంది.  ఎప్పుడైనా విపత్తు  జరిగినప్పుడు లేదా జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రి కానీ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను చూస్తున్న మంత్రి గానీ  ఊర్ల మీద తిరగడం కాదు.  స్టేట్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉండి  మొత్తం యంత్రాంగాన్ని లీడర్‌షిప్ చేయాల్సినటువంటి అవసరముంటుంది.  ఆ కార్యక్రమాన్ని చాలా సక్సెస్‌ఫుల్‌గా మేం చేయగలిగామని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.  చంద్రబాబు గారు  అర్థం చేసుకోకుండా తప్పుగా మాట్లాడుతున్నారు.  జయప్రకాష్ నారాయణ గారు  ఆ విషయం  అర్థం చేసుకొని చెప్పారు.  నేను దానిని రీయిటరేట్ చేస్తున్నాను. కర్నూలు మునిగిపోవడమనేది శ్రీశైలం డ్యామ్ వల్ల కాదు.  ఇది వారికి (శ్రీ చంద్రబాబునాయుడు) అర్థం కాలేదు. అందుకే వారు తప్పుగా మాట్లాడుతున్నారు. కర్నూలు మునిగిపోవడమనేది హంద్రీకి వచ్చిన రెండు లక్షల క్యూసెక్కుల నీరు మరియు ఆ నది యొక్క స్టాండింగ్ కెపాసిటి దానికి సరిపోకపోవడం వల్ల కర్నూలు వరద ముంపుకు గురికావడం జరిగిందనేది ఎస్టాబ్లిష్ అయిన విషయమని మీకు తెలియజేస్తున్నాను.

(Interruptions from T.D.P. Members )

MR. SPEAKER: Please resume your seats.  Please resume your seats.  When the Leader of the Opposition went at length and asked so many questions it is the right of the Minister to answer.  You are not supposed to disturb him.  We have to give information to the people.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: దీనికి నేను ఒక ఉదాహరణ మీకు చెబుతాను. ఏ విధంగా ఫ్లడ్స్ వస్తాయో  ఆ టైమ్‌లో శ్రీశైలంలో ఫ్లడ్‌ఫ్లో లెవెల్ పెరుగుతున్నప్పుడు కర్నూలులో  నీటి మట్టం డిక్రీస్ అయిన పరిస్థితి గురించి దానిమీద వైట్ పేపర్ రిలీజ్ చేయమని సభ్యులు అడిగిన సందర్భంలో నేను చెప్పడం జరిగింది. మరొకసారి ఇలాంటి మాటలు మీరు మాట్లాడే ప్రయత్నం చేయకుండా వుంటే మంచిదని మనవి చేస్తున్నాను. ఈవేళ అక్కడ వుపయోగించిన వెహికిల్స్,  సానిటేషన్ కోసం చేసిన పనుల గురించి మంత్రులు మీ  (శ్రీ చంద్రబాబునాయుడు) సర్టిఫికేట్ కావాలని అడగాల్సిన అవసరం లేదని మనవిచేస్తున్నాను.  మా మంత్రి శిల్పా మోహన్ రెడ్డిగారు  పోలీస్ పర్సన్స్ కూడా వెళ్లలేకపోయినటువంటి వరద ప్రాంతాలకు ప్రాణాలకు తెగించి, బుడ్డి దీపం పెట్టుకుని అక్కడకు వెళ్లి ఇంకో శాసనసభ్యుడిని రక్షించిన సందర్భం వుందని మనవి చేస్తున్నాను. మొత్తం మా  మంత్రివర్గ సహచరులంతా స్టేషన్ హెడ్‌క్వార్టర్స్‌లో స్టే చేసి  పనులు చేసిన సందర్భం వుందని కూడా నేను మనవిచేస్తున్నాను.

(At this juncture most of the Hon'ble Members belonging to Telugu Desam Party rushed towards the Well of the House.)

MR. SPEAKER: The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 11.07 A.M)

ఉ. 11.30

(After break, the House reassembled at 11.38 a.m. with the Hon'ble Speaker in the Chair.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

ప్రశ్న నెం.151(1637) (కొనసాగింపు)

(సభ పునఃప్రారంభం కాగానే టిడిపి సభ్యులు తమతమ సీట్లలోంచి ముందుకు వచ్చి... మంత్రి రాజీనామా చేయాలి, మంత్రి రాజీనామా చేయాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. )

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, 1998నాటి ఒక ఉదాహరణ చెప్పదలుచుకున్నాను . కృష్ణా రివర్‌కు 1998లో పది లక్షల లోపు క్యూసెక్కుల వరద నీరు వస్తే.....

MR. SPEAKER: (Addressing TDP Members) Please, resume your seats. ఇంత ముఖ్యమైన అంశం మీద ప్రభుత్వం నుంచి జవాబు వచ్చేలా వ్యవహరించి మేలు జరిగేలా చూడండి. దయచేసి వెళ్లి కూర్చోండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఆనాడు శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటి స్టోరేజీ పెరుగుతోంది. ప్రక్కన వున్న పవర్ హౌస్ డ్యామేజ్ అవుతుందని అధికారులు చర్చించుకుంటుంటే, డెసిషన్ తీసుకోవలసిన ఆనాటి ముఖ్యమంత్రి గౌరవనీయులు చంద్రబాబు నాయుడుగారు రాజకీయాల కోసం ఢిల్లీలో ఉంటే, ఆనాటి ఇతర మంత్రివర్గ సభ్యులు, ఈనాడు సభ్యులుగా వున్న తుమ్మల నాగేశ్వరరావుగారు ఆనాడు ఇరిగేషన్ మంత్రిగా వుండేవారు. ఆయనేమో ఖమ్మంలో పండగ చేసుకోవడానికి, రాష్ట్రం నుంచి డిజాస్టర్ మేనేజ్‌మెంటు మంత్రిని కూడా అక్కడికి తీసుకెళ్లారు. దాని వల్ల ఏమి జరిగిదంటే – శ్రీశైలంలో పెరిగిపోతున్న నీటి లెవెల్స్‌ను కంట్రోల్ చేయడానికి చర్యలు తీసుకునే అథారిటీ లేక .....

MR. SPEAKER: Kishan Reddy garu, do you want to make an appeal? Minister garu, please one minute. Mr. Kishan Reddy wants to make an appeal.

ఉ.11.40

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ విషయం ఇంకా చర్చించవలసి ఉంది. ఈ రకంగా సభను స్టాల్ చేయడం సమంజసం కాదు. దయచేసి మీరు కూర్చోండి. ఇంకా అడగవలసిన విషయాలు చాలా ఉన్నాయి. ప్రభుత్వం నుండి సమాధానం రాబడదాము. అందరం కలసికట్టుగా ఆలోచన చేద్దాము. ఈ రకంగా సభను స్టాల్ చేయడం పద్ధతి కాదు. మాలాంటి చిన్నపార్టీల వారి గొంతునొక్కడం సరైంది కాదు. రైతులకు సహాయం అందడం లేదు. వారందరూ ఎదురుచూస్తున్నారు. దయచేసి ప్రశాంతంగా కూర్చోవలసిందిగా కోరుతున్నాను.

(రెవిన్యూ మినిస్టర్‌గారు రాజీనామా చేయాలని టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేయసాగారు.)

శ్రీ జూలకంటి రంగారెడ్డిః సర్ ఇది చాలా ముఖ్యమైన సబ్జక్ట్. ఒకవైపు నుండి ప్రధాన ప్రతిపక్షం వారు చెప్పారు. ఇంకోవైపు నుండి పాలకపక్షం వారు చెప్పారు. మేము చెప్పేటప్పుడు మధ్యలో క్రిటిసిజమ్ సరైంది కాదు. అందరూ మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. అందరు మాట్లాడేది వినాలి. సమాధానం ఓపికగా చెప్పాలి. అందుకని గౌరవ మంత్రిగారు ధర్మాన ప్రసాదరావుగారు ఈ విషయంలో ......

(రెవిన్యూ మినిస్టర్‌గారు రాజీనామా చేయాలని టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి స్లోగన్సు చేయసాగారు.)

MR. SPEAKER : I request you to kindly go back to their respective seats.

శ్రీమతి . శోభానాగిరెడ్డిః ఈ రోజు వరదలలో రైతాంగం చాలా నష్టపోయింది. అసెంబ్లీలో వారికి పరిష్కారం దొరుకుతుందేమోనని వారంతా ఎదురు చూస్తున్నారు. దయచేసి ప్రధాన ప్రతిపక్షాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి , మన డిమాండ్సు నెరవేర్చుకునే విధంగా హౌస్‌ను నడుపుకుందామని నేను మీ ద్వారా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, through you, I would like to request the ruling party and at the same time the major opposition party to kindly provide an opportunity to this House to debate on this question. Sir, I also request the Leader of the Opposition to kindly call back his party Members to their respective seats. Sir, this is a very important question and people outside are looking at this House with hope that some relief measures may be announced by the Government. They are expecting that after this debate some relief measures may be announced. Therefore, through you, I would like to request the Members belonging to major opposition party to come back to their respective seats, so that we can raise some important questions.

(రెవిన్యూ మినిస్టర్‌గారు రాజీనామా చేయాలని టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి స్లోగన్సు చేయసాగారు.)

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన విషయాలలో ఫ్లడ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన ప్రస్తావన చేశారు. ఎంత ఎఫెక్టివ్‌గా చేశామని చెప్పడానికి ఒక విషయం చెప్పదలచుకున్నాను. 1998లో కృష్ణా రివర్‌కు .......

(Interruptions)

1998లో అక్టోబర్ నెలలో 12, 13, 14వ తేదీలలో కృష్ణా నదికి పది లక్షల క్యూసెక్కు నీరు హెవీ ఫ్లో రావడం జరిగింది. అప్పుడున్న తెలుగుదేశం ప్రభుత్వం ఫ్లడ్ గేట్స్ ఓపెన్ చేయడానికి డెసెషన్ తీసుకోకపోవడం వల్ల చాలా నష్టం జరిగింది. అప్పుడున్న ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో వారి కార్యక్రమాలతో బిజీగా ఉన్నారు. రాష్ట్రంలో ఉండే మంత్రులు, ఇంక్లూడింగ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మంత్రిగారు వన్ ఇయర్ సెలబ్రేషన్సు చేసుకోవడానికి ఖమ్మంలో ఉన్నారు. అధికారులు సరైన సమయంలో శ్రీశైలంలో గేట్సు ఎత్తే విషయంలో డెసెషన్ తీసుకోకపోవడం వల్ల బాగున్న రెండు పవర్‌స్టేషన్సు పాడై వందలాది కోట్ల రూపాయలు నష్టం జరిగింది. పది లక్షల క్యూసెక్కు నీరు వచ్చినప్పుడు ఎఫిషియంట్ డెసెషన్ తీసుకోక పోవడం వల్ల నష్టం జరిగిందని ఈ సందర్భంగా చెబుతున్నాను. మీరు ముఖ్యమంత్రిగారి గురించి మాట్లాడారు. మీరేమి చెబుతారు? ఆ రోజు లెజిస్లేటివ్ పార్టీలో ఉన్న మిత్రులు సురేష్ రెడ్డిగారు, జనార్ధన్ రెడ్డిగారు, శశిధర్ రెడ్డిగారు ప్రధానమంత్రిగారికి ఒక లేఖ ఇవ్వడం జరిగింది. అంత నష్టానికి కారణమైన బాధ్యతా రాహిత్యం ఉన్న మంత్రులు విందులు, వినోదాలతో ఖమ్మం జిల్లాలో ఉండడం వల్ల వందలాది కోట్ల రూపాయలు నష్టం జరిగింది.

(Interruptions Continued)

MR. SPEAKER : Now, the House is adjourned for 15 minutes.

**(The Hosue then adjourned at 11-48 AM for 15 minutes)**

మ.12.00

(The House re-assembled at 12 noon with Hon'ble Speaker in the Chair)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

ప్రశ్న నెం.151(1637) (కొనసాగింపు)

SRI AKBARUDDIN OWAISI: I just want to make an appeal.

MR.SPEAKER: We cannot interrupt the Minister and give it to you.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నేను మరొకసారి మీద్వారా సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన అంశం. చాలా మంది సభ్యులు అనేక విషయాలపై ప్రభుత్వాన్ని అడిగారు.

(అంతరాయం)

మీరు అడిగినవాటికి నేను వివరంగా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. వారినుంచి వచ్చిన సలహాలను ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉంది. ఈ విపత్తు ఎవరో వ్యక్తులు తెచ్చింది కాదు. విపత్తులు రావడం ఎప్పుడూ జరగనటువంటిది కాదు. పది వేల సంవత్సరాలకు ఒకసారి ఇటువంటి సంఘటనలు జరుగుతాయి, ఈ సారి మన రాష్ట్రంలో జరగడం దురదృష్టకరం. నేను పూర్తిగా వారి అభిప్రాయాలు తెలుసుకోవడానికి, ప్రభుత్వం పరిధిలో చేయడానికి అవకాశమున్న అంశాలు చేయడానికి, ఎక్కడైనా లోటుపాట్లు ఉండే వాటిని అవసరమైతే రెక్టిఫై చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, సలహాలు ఇవ్వమని కోరుతున్నాను. ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులు కొంతమంది మాట్లాడుతూ మంత్రుల పేర్లు చెప్పారు. మంత్రుల గురించి చెప్పినపుడు వారు బాధపడతారు. వారు మాట్లాడినది మైకుల్లో సమాచారం బయటికి పోయింది. ఉదాహరణకు హౌసింగ్ మినిస్టర్ గురించి చెప్పారు. కర్నూలు శాసనసభ్యులు శ్రీ టి.జి. వెంకటేష్‌గారు సభలో ఉన్నారు. కర్నూలులోని వారి ఇల్లు అర్ధ రాత్రి 17 అడుగుల వరదనీటిలో

మునిగిపోవడంతో వారు రెండవ అంతస్తులోకి వెళ్లారు. వారికి ధైర్యం చెప్పడానికి హౌసింగ్ మినిస్టర్‌గారు రాత్రి సమయంలో పడవలో వెళ్లి వారిని, వారి కుటుంబసభ్యులను అక్కడనుంచి సురక్షిత ప్రాంతానికి తరలించిన పరిస్థితి ఉంది. అలాంటి సందర్భాల్లో ముఖ్యమంత్రిగా తొమ్మిది సంవత్సరాలు పనిచేసిన వ్యక్తి, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ, మంత్రులు ఎవరూ బాధితుల వద్దకు వెళ్లలేదని అసత్యమైన మాటలు చెప్పడం, తప్పుడు సమాచారం బయటకు చెప్పడం చేస్తున్నారు. హౌసింగ్ మినిస్టర్, పంచాయతీరాజ్ మినిస్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్, ఇరిగేషన్ మినిస్టర్ వరద జిల్లాలకు ఇన్‌ఛార్జులుగా ఉన్నారు. కర్నూలు ఇన్‌ఛార్జి మినిస్టర్ అక్కడే ఉండడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఆ రాత్రి అంతా సెక్రటేరియట్‌లో ఉండి సమీక్షించడం జరిగింది. ఇతర మంత్రుల శాఖలను తీసుకొంటే, పశుసంవర్థక, రవాణా, ఆరోగ్య, అటవీ శాఖల మంత్రులు ప్రతి ఒక్కరూ వారి వారి స్టేషన్లలో ఉండి ఇంటింటికీ తిరిగిన పరిస్థితి ఉంది. వారు పొలిటిక్స్ మాట్లాడారు. వారి దగ్గర పూర్తి సమాచారం ఉన్నా కూడా ఈ వేదికను ఉపయోగించుకొని ప్రజల మధ్య తప్పుడు సమాచారం పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. నాకు అభ్యంతరం లేదు. నేను కూడా చెప్పడానికి అవకాశం ఇవ్వండి. తరువాత మీరు క్లారిఫికేషన్స్ అడిగినా నాకు అభ్యంతరం లేదు.

శ్రీశైలం గురించి ఉదాహరణగా ఎందుకు చెప్పానంటే, మీరు కేబినెట్‌ను, ముఖ్యమంత్రిగారిని ఎఫెక్టివ్‌గా మేనేజ్ చేయలేకపోయారని అన్నప్పుడు, మీరు మేం చెప్పేది వినడానికి ఓపిక ఉండాలి. 1998 అక్టోబరు 12,13,14,15 తేదీలలో కృష్ణా నదికి కేవలం తొమ్మిది లక్షల పదకొండు వేల క్యూసెక్కుల వరద వచ్చినపుడు శ్రీశైలం డ్యామ్ గేట్లు ఎత్తకపోవడంతో ఆనాడు కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రం మొత్తం పాడైపోయింది. వేలాది కోట్ల రూపాయల నష్టం జరిగింది. అప్పుడు ఒక డెసిషన్ తీసుకోలేకపోవడం వల్లనే ఆ నష్టం జరిగింది. ఆనాడు ఆ డెసిషన్ తీసుకోకపోవడానికి కారణం చంద్రబాబునాయుడుగారు ఢిల్లీలో రాజకీయాలు చూస్తున్నారు. డిజాస్టర్ చూడవలసిన మంత్రి ఎక్కడో ఖమ్మంలో విలాసాల్లో ఉన్నారు.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

మీరు విలాసాల్లో ఉంటే నదిలో వచ్చిన నీరు ఆగదు కదా! విందు, విలాసాలు పూర్తి చేసుకొనే దాకా కృష్ణా నదిలో వరద నీరు ఆగదు కదా! పవర్ హౌస్‌లోకి నీరు వెళ్లింది. కేవలం తొమ్మిది లక్షల పదకొండు వేల క్యూసెక్కుల వరద నీటిని మీరు అప్పుడు మేనేజ్ చేయలేక వదిలివేసిన మీరా మా సామర్థ్యాన్ని ప్రశ్నించేది?

(అధికారపక్ష సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

ఇటీవల కృష్ణానదికి వరదలు వచ్చినప్పుడు రెండు రోజులు ముఖ్యమంత్రిగారు పూర్తిగా సెక్రటేరియట్‌లోనే ఉండి ఇరవై నాలుగు గంటలూ మానిటర్ చేశారు. ప్రతి మంత్రి ప్రాణాలకు తెగించి గ్రామాల్లో తిరిగి బాధితులకు భరోసా ఇస్తే మీరు ఇక్కడ రాజకీయం చేస్తున్నారు. ఇతర సందర్భాల్లో కూడా మాట్లాడారు. మీరు మాట్లాడారు కాబట్టే నేను చెబుతున్నాను. ఇపుడు మేం ఎంతో సమర్థవంతంగా చేశామని చెప్పడానికి మీ వైఫల్యాన్ని నేను చెప్పాల్సిన అవసరం వచ్చింది. కాకపోతే ఆ విషయాల జోలికి నేను పోను. మీరు కన్నీరు కారిందని అన్నారు. అందరికీ కన్నీరు కారుతుంది. కానీ కార్చవలసి వచ్చినపుడు మీరు కన్నీరు కార్చలేదని నా ఆవేదన. మీరు అధికారంలో ఉన్నప్పుడు 1995, 1996, 1997లో కరవు ప్రకటన వచ్చింది.

(తెలుగుదేశం సభ్యులు తమ తమ సీట్ల నుంచి లేచి అభ్యంతరం తెలియజేయసాగారు)

కన్నీరు కారిందని అన్నారు. కన్నీరు కార్చవలసిన రోజుల్లో కన్నీరు కారిస్తే సంతోషించేవారం. రాష్ట్రంలో 2200 మంది రైతులు చనిపోయి, కరవు కాటకాలతో .......

(అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

చిన్నాభిన్నం అయినప్పుడు, ఏ ఒక్కరూ నిలువ నీడ లేకుండా ఉన్నప్పుడు, కుటుంబ యజమాని చనిపోతే ప్రభుత్వంనుంచి పరామర్శించిన దిక్కు లేదు. అప్పుడు మీరు గ్రామాలకు ఎందుకు వెళ్లలేదు? ఆ కుటుంబాలు ఏమైపోతున్నాయనే ఆలోచించిన సందర్భాలు లేవు. ఆనాడు ప్రభుత్వాధినేతగా ముఖ్యమంత్రిగా మీకు నిర్ణయం తీసుకొనే అధికారముంది.

(అంతరాయం)

MR.SPEAKER: Please resume your seats. I am appealing to you, please resume your seats.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మేం అప్పుడు అనేక సందర్భాల్లో మేం ఇదే సభలో ప్రస్తావించాం. ప్రస్తావించినా కూడా మీరు వారిని పట్టించుకోలేదు.

MR.SPEAKER: When you have asked so many questions, you should have patience to hear answers also. It is not correct. Please resume your seats.

(INTERRUPTIONS CONTINUED)

We cannot run the House like this. Resume your seats. I am appealing to you again to please resume your seats. One minute. Yes, Akbaruddin Owaisi.

(తెలుగుదేశం సభ్యులు తిరిగి తమ సీట్లకు వెళ్లిపోయారు)

SRI AKBARUDDIN OWAISI: I request the Ruling Party as also the Main Opposition Party through you Speaker Sir. This is a very important issue. Kindly let the smaller parties also get an opportunity to speak. If they think that this debate should be closed, I have one suggestion. If the Leader of the Opposition and other political parties agree, we can close the issue here. Let the Government constitute an All Party Committee to go and look into the relief measures taken by the Government and the reasons for flooding. A Report will be prepared and that Report would be placed on the Table of the House. Then we can discuss.

(సీపీఐ(యం) సభ్యులు శ్రీ జె.రంగారెడ్డిగారు, సీపీఐ సభ్యులు శ్రీ జి.మల్లేష్‌గారు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు)

MR.SPEAKER: Let the Minister complete.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఒక ఎల్ఏక్యూకు సంబంధించి చర్చ జరుగుతున్నప్పుడు సమాధానం చెప్పాలా, లేదా? మీరు ప్రశ్న వేసినప్పుడు మా నుంచి సమాధానం కావాలని మీరు అడుగుతారా? కేవలం సభను వాయిదా వేసుకొని మరొక అంశం పెట్టుకుందామని అడుగుతారా? మీరు అడిగినపుడు చెప్పే హక్కు ప్రభుత్వానికి ఉంటుంది. అందుచేత నేను చెప్పడానికి నాకు అవకాశం ఇవ్వండి. ఏదైనా............

(అంతరాయం)

ఒక విషయం చర్చకు వచ్చినపుడు ప్రభుత్వానికి సమాధానం ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అనేకమంది సభ్యులు అడిగినపుడు నేను చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. నాకు బాగా జ్ఞాపకం. రైతులు చనిపోయి, రైతు కుటుంబాలు చిన్నాభిన్నమై, రైతులు తలెత్తుకొని తిరిగే పరిస్థితి లేకుండా పోయింది. ఇంటి యజమాని చనిపోవడంతో, పిల్లలు చదువు మానివేశారు. ఎవరు ఎక్కడున్నారో తెలియని పరిస్థితి. ఆనాడు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడుగారు అధికారంలో ఉండి ఎందుకు కన్నీరు కార్చలేదు? ఒక నిర్ణయం ఆనాడే తీసుకొని ఉంటే 2200 మంది రైతు కుటుంబాలను మీరు బతికించి ఉండేవారు. మీ మాటల్లో ఉండే శక్తి, పౌరుషం ఆనాడు మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎందుకు లేదని అడుగుతున్నాను. మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజశేఖరరెడ్డిగారు ఆ కుటుంబాలు ఏమైపోయాయని వెతికించి, దండోరా వేయించి, బంధువులతో కబురు పంపి పిలిపించి ప్రతి కుటుంబానికి లక్షా యాభై వేల రూపాయలు చొప్పున అందించి మరలా వ్యవసాయాన్ని ప్రోత్సహించి నిలబెట్టిన ప్రభుత్వం మాదని మీకు జ్ఞాపకం లేదా అని అడుగుతున్నాను. మీరా మమ్మల్ని ప్రశ్నించేది? ఏదైనా విపత్తులు వచ్చినపుడు స్పందించవలసిన సందర్భాల్లో కాంగ్రెస్ నాయకత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించినట్లు అధికారంలో ఉన్న పదిహేను సంవత్సరాలలో మీరు ఏనాడూ స్పందించలేదని మనవిచేస్తున్నాను. మీరు ఎపుడైనా చేసి ఉంటే నేను చూద్దును. మీరు తీసుకోలేదని చెబుతున్నాను.

(అంతరాయం)

మీరు తీసుకోనందువలన ప్రయోజనం ఏమిటి? మీరు ...........

(అంతరాయం)

నిర్ణయం తీసుకోవలసిన రోజులలో తీసుకోలేదు.

(తెలుగుదేశం సభ్యులు అఖిలపక్ష సభ్యులతో కమిటీ వేయాలని కోరుతూ తమ సీట్లనుంచి ముందుకు వచ్చి కోరసాగారు)

(అంతరాయం)

ఊరికే తిరిగామని, పొలిటికల్ ఉపన్యాసం చేయడంవలన ఏమీ ప్రయోజనం లేదని మనవిచేస్తున్నాను. కొన్ని సందర్భాల్లో.........

(అంతరాయం)

మన అక్బరుద్దీన్ గారు మీరేమి సహాయ కార్యక్రమాలు చేశారని అడిగారు.

(తెలుగుదేశం సభ్యులనుంచి తిరిగి అంతరాయం)

MR.SPEAKER:I cannot cut the mike and give it to you. Please resume your seats.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, మేం చేపట్టిన సహాయ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తాను. ఒకసారి వినాలని సభ్యులందరినీ కోరుతున్నాను. రిలీఫ్ క్యాంప్‌లు కర్నూలు జిల్లాలో 70, మహబూబ్‌నగర్‌లో 91, కృష్ణా జిల్లాలో 85, గుంటూరు జిల్లాలో 131, నల్గొండ జిల్లాలో 26 ఏర్పాటుచేశాం. అలా రిలీఫ్ క్యాంప్‌లకు తరలించిన ప్రజల కర్నూలు జిల్లాలో లక్షా ఇరవై వేలు, మహబూబ్‌నగర్‌లో లక్షా ముప్పై ఎనిమిది వేలు, గుంటూరులో తొంభై మూడు వేలు.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

MR.SPEAKER: I will give you an opportunity. Please resume your seats.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నల్గొండ జిల్లాలో ఇరవై వేల మందిని తరలించాం. బాధితులకు ఆహారం ఇవ్వలేదని మీరు అన్నారు. ఆహార పొట్లాల పంపిణీ చూసినప్పుడు కర్నూలు జిల్లాలో నాలుగైదు రోజుల్లో ముప్పై లక్షల ప్యాకెట్లు, మహబూబ్‌నగర్ జిల్లాలో పద్నాలుగు లక్షల రెండు వేల ప్యాకెట్లు, కృష్ణా జిల్లాలో ఏడు లక్షల పదిహేడు వేల ప్యాకెట్లు, గుంటూరు జిల్లాలో రెండు లక్షల తొంభై ఒక్క వేల ప్యాకెట్లు, నల్గొండ జిల్లాలో ముప్పై ఐదు వేల ప్యాకెట్లు అందించాం.

మ.12.10

వాటర్ సాచెట్స్‌ని హైదరాబాదు నుంచి, తిరుపతి నుంచి, అనంతపురం నుంచి.... రఘువీరారెడ్డి గారు ఇటు పక్క నుంచి రోడ్లన్నీ కట్ అయ్యాయని అనంతపురంలో ఉండి పెద్దయెత్తున కాంగ్రెస్ కార్యకర్తలతో వాటర్ సాచెట్లను అక్కడకి పంపించే ప్రయత్నాన్ని వారం రోజులపాటు చేయడం జరిగింది. ఎప్పుడూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీగా అంత పెద్దయెత్తున రియాక్ట్ అయిన సందర్భం ఇంకొకటి లేదని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. కాంగ్రెస్ పార్టీ ఇటువంటి విషయాల్లో సేవకులుగా ఉండటానికి ప్రయత్నం చేసే పార్టీ. మీరడగమనండి, వారు మమ్మల్ని అడుగుతామన్నారు, మీరడగండి కర్నూలులో (టిడిపి సభ్యులనుద్దేశించి). రండి మీతో నేను వస్తాను. అనంతపురం ప్రాంతానికి ఎంత పెద్దయెత్తున సాయం జరిగిందో మనం వెళ్లి అడుగుదాం పదండి. కేవలం కన్నీరు కార్చడం అధికారం పోయిన తరువాత కాదు. అధికారం ఉన్నప్పుడు ఒక కుటుంబానికి మీరు సాయం చేసి......

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

MR.SPEAKER: I will give you an opportunity. Please sit down.

కేవలం రాజకీయం కోసం, ఓట్ల కోసం మాట్లాడటం కాదు. 9 సంవత్సరాల అధికారంలో ఒక్క నిర్ణయమన్నా తీసుకున్నారా చెప్పగలరని అడుగుతున్నాను. ఏ కుటుంబాన్నైనా నిలబెట్టగలుగుతారా అని అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు చేరుకుని సభకు అంతరాయం కలిగించసాగారు)

కేవలం కూలీలకు ఇచ్చిన బియ్యం అమ్ముకుంటే తిరిగి నాయకత్వం వహించిన నువ్వా మాకు ఆదర్శంగా చెప్పేది? మాకా నువ్వు క్యారెక్టర్ ఎసాసినేషన్ చేసేది? నీ సలహాలతోటా మేము ప్రభుత్వాన్ని నడపడానికి సిద్ధంగా ఉన్నది? కాంగ్రెస్ పార్టీకి........

(అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 12.12 PM)

మ. 12.30

(విరామానంతరం సభ మ.12.37 నిమిషాలకు పునః ప్రారంభమయ్యింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో పున్నారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

ప్రశ్న నెం.151(1637) (కొనసాగింపు)

(సభ ప్రారంభమైన వెంటనే తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు గౌరవ సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి) : అధ్యక్షా, మంత్రి గారు రాజీనామా చేయాలి. (మైకు లేకుండా)

MR. SPEAKER: Minister garu, please conclude as soon as possible.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేనాటికి అంటే 2004-2005 నాటికి అధ్యక్షా. ఒక్కసారి నేను మీకు కంపారిజన్ చెబుతాను రైతులకు మీరు ఎంతిచ్చారనేది. I will give it to you.

(ఈ సందర్భంలో తెలుగుదేశం, ఎం.ఐ.ఎం., పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీమతి శోభా నాగిరెడ్డి గారు అది సరిపోవడం లేదూ అని చెప్పారు. అధ్యక్షా, నేను ఒక్క విషయం మనవి చేయదలుచుకున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చినప్పుడు దేశమంతా ఒక పద్ధతి వుంది. Calamity Relief Fund Norms క్రింద దేశమంతటికి కలిపి కేంద్ర ప్రభుత్వం ఇట్లాంటి విపత్తులు జరిగినప్పుడు నిధులు విడుదల చేయడమే కాకుండా వారికి ఒక యూనిఫార్మ్ ప్యాటర్న్ ఇచ్చారు.

SRI PAYYAVULA KESHAV (URAVAKONDA): Sir, Let the Minister come to Guntur. We are ready for the challenge. (without mike)

MR.SPEAKER: Let the Minister conclude... Let the Minister conclude.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : దాంట్లో మీరు చూసుకుంటే, ప్యాడీ తీసుకుంటే కేవలం ఇది 2004 సంవత్సరం నాటికి రూ.1500/- వుండేది. మేము అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అది రూ. 1875/- హెక్టారుకి చేయడం జరిగింది.

(ఈ సందర్భంలో తెలుగుదేశం, ఏ.ఐ.ఎం.ఐ.ఎం., పార్టీలకు చెందిన గౌరవ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

MR. SPEAKER: I will give it to you. Please resume your seats.

మళ్లీ అది 2007 నాటికి రూ. 2250/- చేయడం జరిగింది. అది కూడా సరిపోవడం లేదని చెప్పి 2008, 2009 ఈ రెండు సంవత్సరాల్లో రూ. 4,500/- హెక్టార్ ప్యాడీకిచ్చే కార్యక్రమం చేపట్టాము.

MR. SPEAKER: Let the Minister finish his speech.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నేను అనేదేమంటే ఇందువల్ల రైతులకు నష్టం జరిగింది, ఇది సరిపోతుందని నేను అనను. దేశంలో ఇతర రాష్ట్రాల్లో మీరు చూసుకోండి. చాలా రాష్ట్రాల కంటే మనం అదనంగా, అధికంగా ఇస్తున్నటువంటి సందర్భాన్ని ఈ సందర్భంగా మీకు జ్ఞాపకం చేస్తున్నాను. అలాగే....

మ.12.40

అలాగే జోవర్‌గాని, అలోవీరగాని మొదలగువాటికి 2004 సంవత్సరంలో వెయ్యి రూపాయలుంటే, ఈవేళ 2008-09 సంవత్సరానికి రూ.3 వేలు చేయడం జరిగింది. అంటే ఈ 5 సంవత్సరాలలో వెయ్యి రూపాయల్ని మూడు రెట్లు పెంచడం జరిగిందని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకునికి అవకాశమివ్వాల్సిందిగా, ఆ పార్టీ సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులుగారు గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు.)

(అప్పటికే తమ తమ స్థానాల వద్ద నిలబడి వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు సభకు అంతరాయం కలిగిస్తుండగా, ఏ.ఐ.ఎం.ఐ.ఎం. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ స్థానాలను విడిచి గౌరవ సభాపతిగారి పోడియం వద్దకు వచ్చారు)

MR.SPEAKER: Please resume your seats. I will surely give it to you**.**

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అలాగే సన్‌ఫ్లవర్‌గాని, సోయబీన్‌గాని, వీట్‌గాని ఇట్లాంటి వాటికి, ఇంతకుముందు కేవలం రూ.1250 ఉంటే, ఈవేళ రూ.3700 ఇవ్వడం జరుగుతోంది. అలాగే హార్టికల్చర్ క్రాప్స్‌ని తీసుకుంటే 2004-05 సంవత్సరంలో హెక్టార్‌కి రూ.1500 ఉంటే దానిని దఫదఫాలుగా పెంచుకుంటూవచ్చి ఈరోజు రూ.4500కు తీసుకువచ్చాం. అలాగే మ్యాంగోగాని, సిట్రస్‌గాని, క్యాషునట్‌గాని..

(సభలో తీవ్ర అంతరాయం నడుమ ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు పోడియంను చుట్టుముట్టి గౌరవ సభాపతి గారితో వాగ్వివాదం చేయసాగారు)

MR.SPEAKER: House is adjourned for 10 Minutes.

(Then the House adjourned at 12.42 pm)

మ.12.50

**(The House Re-assembled at 12.57 P.M. with Hon'ble Speaker in Chair)**

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

ప్రశ్న నెం.151(1637) (కొనసాగింపు)

MR.SPEAKER: Let the Minister finish. He will conclude within five minutes.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నేనెందుకు చెప్తానంటే మెంబర్ అడిగారు. మీరేం ఇస్తున్నారు, మీరు ఇచ్చేది సరిపోవడం లేదు కనుక ఇంకా పెంచమని చెప్పినప్పుడు గత సంవత్సరం వరకు మేం ఇంక్రీజ్ చేసింది......................

(Interruptions from TDP and AIMIM Parties)

ప్రశ్న నెం.152(1753)
ప్రశ్న నెం.153(1319)
ప్రశ్న నెం.158(1799)

MR.SPEAKER: Q.Nos. 152(1753), 153(1319) and 158(1799) are postponed. SNQs Nos. 160-A (1527-X) and 160-B(1528-G) are postponed. All the remainig question are deemed to have been answered. (అనుబంధం).

Now, the House is adjourned to meet again at 9.00 a.m. on Wednesday, the 10th March, 2010.

**(The House then adjourned at 12.58 p.m. to meet again at 9.00 a.m. ie., Wednesday, the 10th March, 2010.).**